# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 147 | హైదరాబాద్ | గురువారం 27-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ వేడుక.. రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టిన ట్రంప్




## యూపీఎస్సీకి 100 ఏళ్లు..

ఢిల్లీలో ఘనంగా ప్రారంభమైన శతవార్షికోత్సవ వేడుకలు

- వందేళ్లు పూర్తి చేసుకున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- వేడుకల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఓం బిర్లా, జితేంద్ర సింగ్
- నియామక వ్యవస్థల బలోపేతంపై రెండు రోజుల జాతీయ సదస్సు

11లో

## మొరాయించిన గూగుల్ మీట్..

- వేలాది యూజర్లకు అవస్థలు
- దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గూగుల్ మీట్ సేవలు
- మీటింగ్‌లలో చేరలేక వేలాది మంది యూజర్ల ఇబ్బందులు
- 502 ఎర్రర్, సర్వర్ కనెక్షన్ సమస్యలతో అవస్థలు
- సమస్య ఉన్నట్లు అంగీకరించిన గూగుల్




11లో

## రేపటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు..

- కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని సూచన
- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్న ఎన్నికల కమిషనర్

11లో



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం..

మాగంటిపై కేసు వెనక్కి తీసుకున్నానని వెల్లడి

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన నవీన్ యాదవ్
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ
- సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని ఆవేదన
- ఉప ఎన్నికలో మద్దతిచ్చిన ఎంఐఎంకు కృతజ్ఞతలు తెలిపిన నవీన్



11లో

## పండగ ప్రయాణం భారం..

హైదరాబాద్‌విశాఖ బస్సు టికెట్ రూ.7000





11లో

- సంక్రాంతికి చుక్కలనంటుతున్న ప్రైవేట్ బస్ చార్జీలు
- విమాన టికెట్లను మించిపోయిన బస్సుల ధరలు
- ఆర్టీసీ, రైళ్లలో టికెట్లు ఫుల్.. ప్రైవేటు ఆపరేటర్ల దోపిడీ
- పండక్కి ఊరెళ్లాలంటే ప్రయాణికుల జేబుకు చిల్లు

## తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది

మద్యం షాపులపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు



11లో

- విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఇలాగే పెంచితే తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్య
- నివాసాల మధ్య మద్యం షాపుపై స్థానికులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ


## టెర్రర్ కేసు దోషితో తల్లి పెళ్లి..

తనయుడిని ఉగ్రవాదిగా మార్చేందుకు యత్నం

- కేరళలో 16 ఏళ్ల బాలుడిని ఐసిస్‌లోకి లాగేందుకు తల్లి కుట్ర
- టెర్రర్ కేసు దోషిని వివాహం చేసుకున్న బాలుడి తల్లి



11లో



## రంగారెడ్డి జిల్లాలో దర్జాగా కబ్జాలు..

12లో

- రాజకీయ నాయకుల అనుచరులు చేస్తున్న దుర్మార్గం..
- చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాలువలు ఏవైనా వీరి కళ్ళల్లో పడితే అంతే సంగతులు..
- చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్న వైనం..
- హైడ్రా కమిషనర్ కి ఆధారాలతో ఫిర్యాదుచేసిన జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండురంగా రెడ్డి..

భారత శక్తి

# పైరసి దొంగ... రాబిన్ హుడ్డా

ఇప్పుడు ఎక్కడ చూసినా సరే ఐ బొమ్మ రవి పేరే వినిపిస్తుంది. మారుమూల పల్లెటూర్లలో కూడా రవి పేరు మార్మోగిపోతుంది. పోలీసుల వెర్షన్‌లో అతడో పైరసీ దొంగ. టాలీవుడ్ కోణంలో అతడో రాబిన్‌హుడ్.. సామాన్యుల మాటల్లో అతడో చిన్నపాటి దేవుడు. ఇలా ఐబొమ్మ రవి చుట్టూరా ఒక రక్తి కట్టించే వెబ్‌సిరీస్ పరుగులు పెడుతోంది. రవి..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారాడు. ఎవడైనా దొంగ దొరికితే, చట్టప్రకారం శిక్షించండి అన్నది అన్ని వర్గాల నుంచి వచ్చే మాట. కానీ ఐబొమ్మరవిని దొంగ అంటూనే దేవుడుగా కీర్తిస్తోంది ప్రేక్షకుల లోకం. అసలు దొంగలు టాలీవుడ్‌లోనే ఉన్నారంటూ రివర్స్ అటాక్‌కు దిగుతున్నారు మరికొందరు. ఎవరి వాదన ఎలా ఉన్నా..ఇప్పుడు ఐబొమ్మరవి రాబిన్‌హుడ్‌తో పోల్చుతున్నారు.పోలీసులు, సినీ ఇండస్ట్రీ చీటర్, హ్యాకర్ అంటున్నా సరే సామాన్య జనాలు మాత్రం మా హీరో అంటున్నారు. ఇంతకీ ఐ బొమ్మ రవి ఇంత భారీ మద్దతు ఎలా కూడగట్టాడు అనేదే ఇక్కడ అందరికీ వస్తున్న ప్రశ్న. దానికి కారణం కూడా సినిమా ఇండస్ట్రీ అనే చెప్పాలి. అవును సినిమా వాళ్లు చేస్తున్న పనుల వల్లే ఐ బొమ్మ రవి సామాన్యుల హీరో అయ్యాడు. సింగిల్ థియేటర్ల ప్లేస్ లో మల్టీప్లెక్స్ లు వచ్చి పడ్డాయి. టికెట్ కౌంటర్ క్లోజ్ అయి బుక్ మై షో లాంటివి వచ్చేసాయి. ప్రతి సినిమాకు విపరీతంగా టికెట్ రేట్లు పెంచేసి అమ్ముకుంటున్నారు. పైగా ప్రభుత్వాలు స్పెషల్ జీవోలు ఇచ్చి మరి బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు లాంటివి చేయడం వల్ల సామాన్యులు సినిమా థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసే పరిస్థితి లేకుండా పోయింది. వీటికి తోడు ఒక ఫ్యామిలీ సినిమా థియేటర్ కు వెళితే పాప్ కార్న్, సమోసాలు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్ లాంటివి బయట దొరికే రేట్ల కంటే 20 రేట్లు ఎక్కువగా పెంచేసి అమ్మడంతో సామాన్యుల జేబుకు చిల్లు పడుతుంది. పైరసీ తప్పయితే సినిమా టికెట్ల రేట్లు పెంచడమూ తప్పే.. ఒక ఇంట్లో నలుగురం సినిమాకు పోతే మూడు వేలు ఖతం అవుతున్నాయి.. ఐ బొమ్మలో ఫ్రీగా ఇంటిల్లిపాదీ సినిమా చూస్తున్నం.. అంటున్నారు నెటిజెన్లు.. ఇంతకు సినిమా నిర్మాతలను వందల కోట్లు పెట్టి ఎవరు సినిమాలు తీయుమన్నారంటూ ప్రశ్నిస్తున్నారు..? మొన్నటి ప్రెస్ మీట్ లో ఐ బొమ్మ రవిని ఎన్ కౌంటర్ చేయాలన్న నిర్మాత సీ కల్యాణ్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చేసిన తప్పుల చిట్టాను ఎత్తి చూపుతున్నారు. పైరసీ చేసే వాళ్లు సంఘ సేవల చేయట్లేదన్న ఎస్ఎస్ రాజమౌళికీ నెటిజెన్లు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మీరేమైనా సంఘ సేవ చేస్తున్నారా..? వినోదం పేరుతో బిజినెస్ చేస్తున్నారు కదా..? మిమ్మల్ని విదేశాలకు వెళ్లి ఎవరు షూటింగులు చేయుమన్నారని ప్రశ్నిస్తున్నారు.. వందల కోట్లు పెట్టి ఎవరు సినిమా తీయుమన్నారంటూ సీరియస్ అవుతున్నారు. సినిమాను పైరసీ చేయడం తప్పయితే టికెట్ల రేట్లు పెంచుకోవడం కూడా తప్పే అని ముక్త కంఠంతో వాదిస్తున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో సినిమాలను విపరీతంగా ఇష్టపడే జనాలు ఎక్కువ. సినిమాలు చూడాలనే ఆశ ఉన్నా సరే కుటుంబాన్ని తీసుకొని వెళ్లి చూడగలిగే పరిస్థితులు లేకపోవడంతో సామాన్యులు అందరూ కూడా ఐ బొమ్మను ఎంచుకున్నారు. వేలు పెడితే గాని సినిమా చూడలేని వాళ్లకు ఉచితంగా ఐ బొమ్మలో సినిమాలు చూసే అవకాశం రావడం వల్ల థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసేవాళు ళ్ళ చాలా తగ్గిపోయారు. క్రమక్రమంగా ఇది పెరిగి థియేటర్లకు వెళ్లే వాళ్ళ సంఖ్య భారీగా తగ్గిపోయి ఐ బొమ్మకు విపరీతంగా క్రేజ్ పెరిగింది. బొమ్మరవికి సోషల్ మీడియాలో రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో 'ఐబొమ్మ' ట్రెండింగ్‌లో ఉంది. పేదలు, మధ్య తరగతి వాళ్ల కోసమే పైరసీ చేశాడంటూ పోస్టులు పెడుతున్నారు. థియేటర్ రేట్లు భారీగా పెంచడం వల్లే ఐబొమ్మకు అలవాటు పడ్డామంటూ ట్వీట్లు కూడా వస్తున్నాయి. సామాన్యులకు అందనంత రేట్లు పెంచి సినిమా థియేటర్లకు రానివ్వని పరిస్థితి తీసుకొచ్చింది టాలీవుడ్‌లోని కొందరు పెద్దలే అంటూ ఐబొమ్మరవిని దేవుడిని చేసి చూస్తోంది ప్రేక్షకలోకం. అతడు తమ దృష్టిలో హీరో అని, అసలు విలన్ టాలీవుడే అని పాయింట్‌తో ఐబొమ్మ రవికి అండగా నిలుస్తున్నారు కొందరు ప్రేక్షకులు. తాజాగా ఖమ్మంలో ఓ ఆటో డ్రైవర్ తన వాహనంపై ఏకంగా ఇమ్మది రవి ఫోటో వేయించాడు. తెలంగాణ రియల్ హీరో ఐబొమ్మ రవి అంటూ అక్కడ రాసుకొచ్చాడు. ప్రజంట్ ఆ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈరేంజ్‌లో ఐబొమ్మరవికి సపోర్ట్ వస్తుందని పోలీసులు, ఇటు టాలీవుడ్ పెద్దలు కూడా ఊహించలేదు. రవిని హీరోగా చూడటాన్ని ఇండస్ట్రీ ఖండిస్తోంది. ఐబొమ్మ రవిని సోషల్ మీడియా దేవుడిగా చూడటం మానుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది. అయితే ఐ-బొమ్మ రవి అరెస్ట్‌పై సీనియర్ అడ్వొకేట్, నటుడు సివిఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐ బొమ్మ రవిని అంతా రాబిన్‌హుడ్‌లా చూస్తున్నారని, ప్రజలు ఇబ్బందులు పడితే.. సినిమాల్లో మాదిరిగా ఒకడు పుట్టుకొస్తాడని రవి నిరూపించాడన్నారు.ఐబొమ్మ రవికి నెటిజెన్ల నుంచి పెద్ద సపోర్ట్ లభిస్తోంది. ఏకాణ తీసుకోకుండా కొత్త సినిమాలు చూపిస్తున్నాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. మధ్య తరగతి దేవుడనీ పోస్టులు పెడుతున్నారు. ఠాగూర్ సినిమాలో చిరంజీవి మాదిరిగా తారీఫ్ చేస్తున్నారు. అరెస్టు చేసిన పోలీసుపై ఏకంగా మీమ్స్ చేస్తున్నారు. దీనిపై సీపీ సజ్జనార్ మండిపడ్డారు. ఐ బొమ్మ రవిని అరెస్టు చేస్తే ప్రజలు తమపై మీమ్స్ చేస్తున్నారని, వారిపైనా కేసులు పెడతామంటూ హెచ్చరించారు. దీనిపైనా నెటిజెన్లు గట్టిగానే స్పందించారు. బంగారం దుకాణంలో చోరీ జరిగితే షాపు యజమానులను పక్కన కూర్చోబెట్టుకొని ప్రెస్ మీట్ పెడతారా..? సీపీగారూ..? అంటూ ప్రశ్నిస్తున్నారు. నిర్మాతలు, సినిమా హీరోలు, దర్శకులతో కలిసి సీపీ సజ్జనార్ ప్రెస్ మీట్ పెట్టడాన్ని తప్పు పడుతున్నారు. ఐ బొమ్మ రవి రియల్ హీరో అని రియల్ రాబిన్ హుడ్ అని పేర్కొంటున్నారు. ఆయన వెర్షన్‌లో అయితే సైబర్ క్రైమ్‌ను అడ్డుకునేందుకు ఐబొమ్మ రవిని డిపార్ట్‌మెంట్‌లోకే తీసుకోవాలని అప్పీల్ చేస్తున్న పరిస్థితి. ఈరేంజ్‌లో ఐబొమ్మరవికి క్రేజ్ పెరిగింది.థియేటర్లలో లక్ష మంది చూస్తే ఐ బొమ్మలో 50 లక్షల మంది చూసే వాళ్ళు ఉన్నారు. ఇప్పుడు ఐ బొమ్మ రవిని అరెస్టు చేయటంతో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం లేకుండా పోయింది. అందుకే సామాన్య జనాలు అందరూ కూడా ఇప్పుడు ఐ బొమ్మ రవికి ఇంతగా సపోర్ట్ చేస్తున్నారు బయటకు రావాలని కోరుకుంటున్నారు. మరి ఐ బొమ్మ రవి బయటకు వస్తాడా లేదా అనేది చూడాలి.

# భారీగా పడిన కొబ్బరికాయల ధరలు

కాకినాడ, నవంబర్ 26



కొబ్బరికాయలు ధరలు పెరగడంతో రైతులు, వ్యాపారులు ఆనందంలో మునిగిపోయారు. గత నాలుగు- ఐదు నెలలుగా పెరిగిన ధరలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా ధరలు పడిపోతున్నాయి. 1000 కొబ్బరికాయలకు గతంలో రూ. 26 వేలు పలుకగా.. ఇప్పుడు రూ. 10 వేలకు వచ్చింది. దీంతో ధర మరింత తగ్గుతుందేమోనని రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. కాగా, పండుగలు లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి పెరగడం వంటి కారణాలతో ధరలు తగ్గాయని చెబుతున్నారు.గత కొద్దికాలంగా కొబ్బరి ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో కొబ్బరి రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ నుంచి పెరుగుదల కనిపించింది. వెయ్యి కొబ్బరికాయలకు రూ. 26 వేల వరకు ధర పలికింది. కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఇటీవల కొబ్బరికాయల ధరలు పెరగడంతో వ్యాపారులు కూడా సంతోషించారు. పెరిగిన ధరలు సుమారు 4 నెలలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా కొబ్బరి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.కాగా, ధర పెరిగిందని.. వ్యాపారులు కూడా లక్షల్లో కొబ్బరి నిల్వ కాయలను కొనుగోలు చేసి నిల్వ చేశారు. ఈ క్రమంలో కొబ్బరి వెయ్యి కాయలు దాదాపు రూ. 10 వేలు మాత్రమే పలుకుతున్నాయి. ధర పతనం కావడంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. ఒకేసారి కొబ్బరి ధర ఇంతలా పతనం కావడం ఎప్పుడూ జరగలేదని వ్యాపారులు పేర్కొంటున్నారు.కొబ్బరి ధరలు పడిపోవడానికి కొన్ని కారణాలను చెబుతున్నారు. ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరికి డిమాండ్ కూడా తగ్గింది. అంతేకాకుండా కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉంది. దీంతో కొబ్బరి ధర పతనమైందని చెబుతున్నారు. కాగా, ధర పెరిగితేనే తాము నష్టాల నుంచి బయటపడతామని వ్యాపారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కొబ్బరి ధరలు మరింత తగ్గుతాయేమోననిఆందోళన చెందుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. అయితే అందులో ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో రైతులు కొబ్బరి సాగు చేస్తున్నారు. గతేడాది నుంచి కొబ్బరి ధర రూ. 10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయలతో పాటు నిల్వ కొబ్బరి కాయల ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాలైనా తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగా తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసొచ్చింది. దీంతో జూన్- జులై సమయంలో ధర రూ. 22 వేలు పలికింది.ఇక లంక గ్రామాల్లో అయితే.. వెయ్యి కొబ్బరి కాయల ధర రూ. 23 వేల వరకూ పలికింది. కానీ ఇప్పుడు కొబ్బరి ధర రూ. 10 వేల దగ్గర కదలాడుతోంది. దీంతో మరింత తగ్గుతుందేమోనని రైతుల్లో ఆందోళన నెలకొంది.

# కుప్పం, హిందూపురంలు రెండింటి అడ్డా

తిరుపతి, నవంబర్ 26,

తెలుగుదేశం పార్టీ ఏర్పాటయి దాదాపు నలభై రెండేళ్లయింది. అయితే ఈ రెండేళ్లలో అస్సలు ఓటమి ఎరుగని నియోజకవర్గాలు ఆంధ్రప్రదేశ్ లో రెండే రెండు ఉన్నాయి. ఒకటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ఒకటి కాగా, మరొకటి నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం మరొకటి. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటమి అనేది తెలుగుదేశం పార్టీకి లేదు. ఇతర పార్టీలకు ఇక్కడి ప్రజలు గెలుపు అవకాశం ఇవ్వలేదు. అభ్యర్థులు ఎందరిని మార్చినా.. పార్టీలు అనేకం పుట్టుకొచ్చినా ఈ రెండు నియోజకవర్గాల్లో మాత్రం పసుపు జెండా నాలుగు దశాబ్దాల నుంచి ఎగురుతూనే ఉంది. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానప్పుడు కూడా ఇక్కడ టీడీపీ జెండా మాత్రం గెలుస్తూనే ఉంది. దీంతో పాటు ఇచ్ఛాపురం, ఉండి నియోజకవర్గాలకు కూడా అదే ట్రాక్ రికార్డు ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకూ పది సార్లు ఎన్నికలు జరిగితే ఇప్పటి వరకూ 9 సార్లు ఉండి, ఇచ్ఛాపురంలో టీడీపీ అభ్యర్థులను అక్కడి ప్రజలు గెలిపించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 1983, 1985 ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి ఎన్.రంగస్వామి నాయుడు గెలిచారు. ఇక 1989లో చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోకి అడుగు పెట్టారు. 989, 1994, 1999, 2004, 2009, 2014, 2019, 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గెలిచారు. మెజారిటీ కూడా పెద్దగా మార్పులేకుండా గెలిచారు. కర్ణాటక, తమిళనాడుకు సమీపంలో ఉన్న ఈ నియోజకవర్గం చంద్రబాబుకు అడ్డాగా మారింది. ఇక ఇక్కడ ఎవరు పోటీ చేసినా ఓడి పోవడం ఖాయంగానే భావించి బరిలోకి దిగాల్సి వస్తుంది. అందులోనూ చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడంతో ఇక కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు, టీడీపీకి కేరాఫ్ గా మారింది. హిందూపురం నియోజకవర్గం కూడా అంతే. ఈ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉంది. టీడీపీ ఏర్పాటయిన పదకొండు ఎన్నికల్లో టీడీపీయే గెలిచింది. 1983లో రంగనాయకులు, 1985, 1994లోనందమూరి తారక రామారావు, 1996లో నందమూరి హరికృష్ణ, 1999లో వెంకటరాముడు, 2004లో పి. రంగనాయకులు, 2009లో అబ్దుల్ ఘని, 2014, 2019, 2024లో నందమూరి బాలకృష్ణ వరసగా హ్యాట్రిక్ విజయాలను సాధించి నందమూరి సొంత నియోజకవర్గంగా మార్చుకున్నారు. వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా ఇక్కడ గెలుపు మాత్రం చిక్కడం లేదు.

# పండర్‌పూర్ నుంచి కోల్హాపూర్ మహాలక్ష్మి దర్శనానికి భైంసా భక్తుల కాలినడక ప్రయాణం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (భారత శక్తి): భైంసా పట్టణానికి చెందిన చెందిన భక్తులు ప్రతి ఏటలాగే ఈ సంవత్సరం కూడా పండర్‌పూర్ నుంచి కాలినడకన కోల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయ దర్శనానికి బయలుదేరారు. పండర్‌పూర్ నుంచి కోల్హాపూర్ వరకు సుమారు 190 కిలోమీటర్ల కాలినడకన ప్రయాణిస్తున్నట్లు భక్తులు తెలిపారు.ఈ పవిత్ర యాత్రలో దేవేందర్, బాలు, డాక్టర్ మహేష్ వి. గాడే, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు. భక్తి భావంతో, అమ్మవారి ఆశీస్సులు పొందడానికి ఈ దీర్ఘ ప్రయాణాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

# కొత్త జిల్లాలు... కొత్త మండలాలు...

విజయవాడ, నవంబర్26,

పీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. అనంతరం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే అద్దంకి, పీలేరు, బనగానపల్లె, మడకశిర, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజన, కొత్త మండలాల ఏర్పాటుపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సమర్పించిన నివేదికపైనా చర్చించారు. ఈ క్రమంలోనే ఏపీలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే ముందుగా ప్రచారంలో ఉన్నట్లుగానే మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మరోవైపు ఏపీలో కొత్తగా మరో ఐదు రెవెన్యూ డివిజన్లు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రతిపాదనకు కూడా సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. వీటితో పాటుగా కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం విభజించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆదోని మండలం విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయనున్నారు.మరోవైపు రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన, కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుపై అధ్యయనం చేసేందుకు మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడుతోమంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ వివిధ ప్రాంతాలలో పర్యటించి అభిప్రాయాలను తెలుసుకుంది. అనంతరం నివేదిక తయారు చేసిన మంత్రుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా కసరత్తు చేశారు. అనంతరం మార్కాపురం ప్రజల చిరకాల కోరికను నెరవేరిస్తూ మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసేందుకు అంగీకరించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న మదనపల్లెను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు.

ఏపీలో కొత్త జిల్లాలు

మార్కాపురం మదనపల్లె పోలవరం

ఏపీలో కొత్త రెవెన్యూ డివిజన్లు అద్దంకి నక్కపల్లి పీలేరు బనగానపల్లె మడకశిర కొత్త మండలం కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని పెద్దహరివనం

# గ్రేటర్ అమరావతికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

విజయవాడ, నవంబర్ 25,




అమరావతివిషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్నది ప్రధాన డిమాండ్. అయితే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలో పార్లమెంట్ ముంగిటకు అమరావతి బిల్లు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సైతం కోరినట్లు సమాచారం. తాజాగా సిఆర్డిఏ అధికారులకు అమరావతి రైతులు కోరింది ఇదే. ఒకసారి చట్టబద్ధత కల్పిస్తే అమరావతి రాజధానిని కదిలించలేరన్నది రైతుల వాదన. దానిని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వచ్చే నెలలో అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ముంగిటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. ప్రస్తుతం అమరావతిలో 29 పంచాయితీలే ఉన్నాయి. అయితే ఇటు విజయవాడ, అటు గుంటూరును కలుపుకొని అమరావతిని ఏకైక నగరంగా గుర్తిస్తే.. గ్రేటర్ హైదరాబాద్ గా మారుతుంది అన్నది చంద్రబాబు ఆలోచన. మొన్న ఈ మధ్యన అదే ప్రకటన చేశారు చంద్రబాబు. 29 పంచాయతీలను అమరావతిగా గుర్తించడం అనేది భావ్యం కాదని.. అమరావతి అనేది ఒక సువిశాల నగరంగా ప్రపంచానికి పరిచయం చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే ఇప్పుడు చట్టబద్ధత కల్పించే విషయంలో ఎలా ముందడుగు వేయాలి అన్నది బాబు ముందున్న అంశం. అయితే వచ్చే ఏడాది వరకు నగరపాలక సంస్థలతో పాటు మున్సిపాలిటీలకు పదవీకాలం గడువు ఉంది. అయితే అంతకంటే ముందే ఈ నగరాలను, పట్టణాలను, పంచాయితీలను అమరావతి కిందకు తెచ్చేందుకు చంద్రబాబు సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ తరహాలో.. గ్రేటర్ అమరావతిని తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది. ఎందుకంటే అటు విజయవాడ, ఇటు గుంటూరు మధ్య అమరావతిని అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అమరావతికి ఆ రెండు నగరాలు తోడైతే ప్రపంచంలోనే ఏకైక నగరంగా నిలపవచ్చు అన్నది కూడా ఆయన ఆలోచన. అందుకే ఈ మూడు నగరాలను కలిపి ఏకైక నగరంగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఎంతో బాగుంటుందని అధికారులు సైతం కీలక సూచనలు చేశారట. అయితే ఇప్పటికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కోరిందట. మొత్తానికి అయితే అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు అవసరమైన అడుగులు పడుతుండడం నిజంగా శుభ పరిణామం.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్

కడప, నవంబర్ 26 (భారత శక్తి ): అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పంచ సూత్రాలు, సాగు విధానంలో తీసుకువస్తున్న వినూత్న మార్పులపై రైతులకు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. మూడవ రోజు బుధవారం జిల్లాలోని వల్లూరు మండలం టిజి పల్లెలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 3వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,20,932 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోందని.. అంతర్జాతీయ మార్కెట్లో ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 29వ తేదీ వరకు ప్రతీ రైతు ఇంటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి రైతులకు అవగాహన పెంచుతారన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాజీనామా సవాళ్లు...ప్రతి సవాళ్లు...

## 3 వందల కోట్లతో చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే మూనాళ్ళ ముచ్చటగా మారాయి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట

కరీంనగర్, నవంబర్, 26(భారతశక్తి ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలవరిధిలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ ధ్వంసం అయిన ఘటన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధాన్ని రాజేసింది. మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పలువురు నేతలు చెక్ డ్యామ్ ధ్వంసం అయిన ప్రదేశాన్ని పరిశీలించి దానిని పేల్చివేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పందించారు. చెక్ డ్యామ్ పేల్చి వేసినట్టు రుజువు చేస్తే, శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడమే కాకుండా, రాజకీయాలనుండి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఒకవేళ చెక్ డ్యామ్ కుంగిపోవడం వల్ల బీటలు వాసిందని తేలితే, హరీష్ తన



పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. హరీష్, కేటీఆర్ నిత్యం అబద్దాలను ప్రచారం చేస్తూ తమ అభం గడువుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. బుధవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వొడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. కరీంనగర్ మానేరు దిగువ నుండి మంథని ముత్తారం వరకు బీఆర్ఎస్ హయంలో నిర్మాణం చేపట్టిన 8 చెక్ డ్యాంలలో అనేకం నాణ్యత ప్రమాణాలు లేక కూలిపోతుంటే ఆపార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములలో నాణ్యత లేదని, డిజైన్లలో అనేక లోపాలు ఉన్నాయని తెలిపారు. గుంపుల, తనుగుల, జమ్మికుంట మధ్యలో ఉన్న చెక్ డ్యాంలు 2020లోనే కూలిపోయాయని ఆ సమయంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావేనని వారు గుర్తు చేశారు. శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట(పోచంపల్లి)లో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ నాలుగు సంవత్సరాల క్రితమే కూలిపోయిందని పేర్కొన్నారు. రూపు నారాయణపేట, వీణవంక చెక్ డ్యాంలు సైతం కూలిపోయిన విషయాన్ని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. మడక, మల్లారెడ్డిపల్లెలో ఉన్న చెక్ డాం కూలిపోయిందని, సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి, నీరుకుల్ల, గొల్లపల్లి, ముత్తారం, ఖమ్మంపల్లి మండలంలో నిర్మించిన చెక్ డ్యాములు కూడా కూలిపోయాయని చెప్పారు. అక్రమ ఇసుక రవాణాలు అడ్డుకుంటున్నారనే కోపంతో సిరిసిల్ల వద్ద దళితులపై దాష్టికం ప్రదర్శించి జైలులో పెట్టించిన ఘన చరిత్ర బీఆర్ఎస్ నేతలకే దక్కిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, కర్ర రాజశేఖర్, ఆకుల నర్సన్న, గోవగాని నరయ్య గౌడ్, మూల ప్రేమ్ సాగర్, ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ ప్రారంభించిన కంపెనీ రాయల్ డైమండ్ గోవిందు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్26: హనుమకొండ రెడ్డికాలనీలో రామ సంధ్య రమేష్ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్వాహకులు మహిళలు కాసగాని కళ్యాణి వేణుగౌడ్, బానోతులలిత రవి దంపతులు ఏర్పాటు చేసిన వసుంధరహ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ ను కంపెనీ రాయల్ డైమండ్ గోవిందు బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ కంపెనీ రాయల్ డైమండ్ గోవిందు మీడియాతో మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికోసం హనుమకొండలో వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ కంపెనీ ప్రాడక్ట్స్ హెల్త్ కేర్, హెూమ్ కేర్, పర్సనల్ కేర్, వ్యవసాయ ఉత్పత్తులు ప్రతీ కుటుంబానికి ఎంతో అవసరమని, ఈ ఉత్పత్తులు వాడటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతిలో ఉండాలంటే వసుంధర హ్యాపీ హెల్త్ ఇండియా స్టోర్ కంపెనీ ఉత్పత్తులను ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కొనుగోలు చేయాలని, ఇది మన స్టోర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాధిక శ్రీకాంత్ గౌడ్,, చిన్నారి సాత్విక, దాసరిసవిత, సత్యం గౌడ్ దంపతులు, తాళ్ళపెల్లి కృష్ణ మోహన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహ్మద్ ఖాదర్ పాషా, ఈర్ల తిలక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

సూర్యాపేట, భారతశక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 26: డిసెంబర్లో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్- వన్ ) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 8 మండలాలలోని 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి అప్పారావు హాజరయ్యారు.



# సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):

చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో గల జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి మ్యూజియం ఆవరణలో భవనంలో కలియతిరిగి పరిశీలించారు. రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ మ్యూజియం కరీంనగర్లో ఉండడంతో ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి పెట్టారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలని అన్నారు. 15 రోజుల్లోగా మ్యూజియం ఆధునీకరణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల విద్యార్థుల స్నానలకు వేడి నీరు అందించాలి

## -గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, జనరల్ గురుకులాల విద్యార్థులకు చలికాలంలో వెంటనే గురుకులాల సెక్రటరీలు ప్రిన్సిపాల్స్ ల కు ఆదేశాలు ఇచ్చి, పిల్లల స్నానాలకు వేడి నీరు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, గురుకులాల పూర్వ విద్యార్థి మొగురం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆయా గురుకులాలకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి పిల్లల స్థానాలకు వేడి నీళ్లు అందించేలా చూడాలని కోరారు. చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున పిల్లలు గజ గజ వణుకు స్థానాలు చేసే పరిస్థితి ఉన్నందున వెంటనే ప్రభుత్వం స్పందించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

# పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్

కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 26:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప సూచనల మేరకు గౌరవ రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జ్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు మరియు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబా ఫక్రుద్దీన్ 13-12-2025 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా, ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ న్యాయ సేవా సదన్ కడప నందు పోలీస్ అధికారులకు నిర్వహించడం జరిగినది.

సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622 ఈమెయిల్ అడ్రస్: %districts.ecourts.gov.in/Kadapa, dlsakdp@gmail.com.ల

ఈ కార్యక్రమంలో రాయచోటి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వెంకటాద్రి, పొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి భావన, కడప సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ వెంకటేశ్వర్లు, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి రాజేంద్రప్రసాద్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం / జాతీయ చట్ట దినోత్సవం / న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ప్రతిజ్ఞ

కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ కోర్టు ప్రాంగణంలో గల న్యాయ సేవా సదన్ కడప నందు "రాజ్యాంగ దినోత్సవం / జాతీయ చట్ట దినోత్సవం / న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాము దీనినే సంవిధాన దివస్ అని కూడా అంటారు.




ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం, న్యాయ దినోత్సవం గా కూడా జరుపుకుంటారు. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా గర్వపడాలి. రాజ్యాంగంలో పీటిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలు అయితే, మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చిదిద్దడానికి కావలసిన మార్గాలు. మన రాజ్యాంగంలో జీవించే హక్కు , చట్టం అందరికి సమానంగా రక్షణ కల్పించే హక్కు , స్వేచ్ఛ , దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ , ఇష్టం వచ్చిన మతాన్ని అనుసరించే హక్కు, అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణ, ఆ హక్కులను పొందడానికి అవసరమైతే దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే ప్రత్యేక హక్కు కలిగించబడ్డాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,16, పోక్సో ఆక్ట్, జువినైల్ జస్టిస్ ఆక్ట్, మహిళల చట్టాలు, విక్టిమ్ కాంపెన్సేషన్, ఫండమెంటల్ రైట్స్ అండ్ ఫండమెంటల్ డ్యూటీస్, చట్టం ముందు సమాన అవకాశం మరియు సమానత్వం, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. రాజ్యాంగ దినోత్సవం 2025 థీమ్: "హమారా సంవిధాన్-హమారా స్వాభిమాన్" (మా రాజ్యాంగం - మా అహంభావం). ఈ కార్యక్రమంలో కడప రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర్ వెంకట ప్రసాద్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగలై డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు శ్రీమతి చంద్రకాంతమ్మ, శ్రీమతి శాంతా మరియు వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ప్రవీణ్ కుమార్, రవితేజ, మనోహర్, అక్బర్ అలీ, న్యాయశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


## దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని Follow us on @SCRailwayindia అనుసరించండి. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడగలరు.

PUB/1494

**e-Auction No.Y/C.256/NFR/e-Auction/HYB/2025-26, Date : 25-11-2025**

భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్ డివిజన్ పై "పార్కింగ్, మొబైల్ ఆస్తులు, ఇతర స్టాటిక్ సర్వీస్ మరియు రిటైరింగ్ రూమ్ కేటగిరి'' కాంట్రాక్టులను అందించడానికి IREPS వెబ్‌సైట్ www.ireps.gov.in యొక్క E-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా e-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. E-వేలం షెడ్యూల్ ఇక్కడ వివరించబడింది:

| క్ర. సం. | కేటగిరి | కాటలాగ్ నెం. | వివరములు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | MSS-HYB-KCG-TWnOPS-105-25-2 (ఇతర-స్టాటిక్-సర్వీసెస్-ద్విచక్ర వాహనం మరియు ఇతర పార్శిల్ ప్యాకింగ్ సేవలు) | HYB-Mixed-049 | కాచిగూడ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల ప్యాకింగ్ / అన్‌ప్యాకింగ్ మరియు ఇతర పార్శిల్ ప్యాకింగ్ సేవలు. | 09.12.2025 | 11-00 | 11-30 |
| 2 | MSS-HYB-KMC-ST Gen-107-25-1 (ఇతర-స్టాటిక్ సర్వీసెస్-స్టాటిక్ జనరల్) | HYB-Mixed-049 | కామారెడ్డి స్టేషన్‌లో ఫుడ్‌ట్రక్ (24x7 కస్టమర్లకు సేవలు అందించడం) ఫుడ్ ట్రక్కులు / చాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు నిర్వహణ. | 09.12.2025 | 11-00 | 11-30 |
| 3 | MSS-HYB-FM--ST Gen-103-25-1 (ఇతర-స్టాటిక్ సర్వీసెస్-స్టాటిక్ జనరల్) | HYB-Mixed-049 | ఫలక్‌నుమా స్టేషన్‌లో ఫుడ్‌ట్రక్ (24x7 కస్టమర్లకు సేవలు అందించడం) ఫుడ్ ట్రక్కులు / చాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు నిర్వహణ. | 09.12.2025 | 11-00 | 11-30 |
| 4 | MSS-HYB-ALW--ST Gen-100-25-1 (ఇతర-స్టాటిక్ సర్వీసెస్-స్టాటిక్ జనరల్) | HYB-Mixed-049 | ఆల్వాల్ హాల్ట్ స్టేషన్‌లో ఫుడ్ ట్రక్ (24x7 కస్టమర్లకు సేవలు అందించడం) ఫుడ్ ట్రక్కులు / చాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు నిర్వహణ. | 09.12.2025 | 11-00 | 11-30 |
| 5 | MSS-HYB-KRNT--ST Gen-98-25-1 (ఇతర-స్టాటిక్ సర్వీసెస్-స్టాటిక్ జనరల్) | HYB-Mixed-049 | కర్నూలు స్టేషన్‌లో ఫుడ్ ట్రక్ (24x7 కస్టమర్లకు సేవలు అందించడం) ఫుడ్ ట్రక్కులు / చాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు నిర్వహణ. | 09.12.2025 | 11-00 | 11-30 |
| 6 | MSS-HYB-STPD--ST Gen-106-25-1 (ఇతర-స్టాటిక్ సర్వీసెస్-స్టాటిక్ జనరల్) | HYB-Mixed-051 | రైల్ నిలయంలో ఫుడ్ ట్రక్ (24x7 కస్టమర్లకు సేవలు అందించడం) ఫుడ్ ట్రక్కులు / చాట్ స్టాల్‌తో కూడిన జ్యూస్ బార్ / డ్రైవ్ ఇన్‌ల నిర్వహణ మరియు నిర్వహణ. | 11.12.2025 | 11-00 | 11-30 |

పైన పేర్కొన్న E-వేలం తేదీలలోని సమయ స్లాట్‌లు IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) లోని E-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో అందుబాటులో ఉన్నాయి. దయచేసి గమనించండి మరియు తదనుగుణంగా వేలంలో పాల్గొనండి.

A 1895 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

# సర్కార్‌లో ఇంటి దొంగలు ఎవరు...

హైదరాబాద్, నవంబర్ 26,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 5 లక్షల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే కీలకమైన ప్రభుత్వ ఉత్తర్వు ముసాయిదా దశలోనే లీక్ కావడంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారాన్ని లీక్ చేసిన వారిని త్వరలోనే పట్టుకొని తప్పకుండా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.డ్రాఫ్ట్ దశలో ఉన్న ముఖ్యమైన ఆర్డర్లు, జీవోలు సచివాలయం నుంచి మాయమై, అవి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుతుండటాన్ని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంది. ఈ లీకుల వెనుక ఎవరున్నారు? సమాచారాన్ని ఎక్కడి నుంచి బయటికి పంపుతున్నారు? అనే అంశాలపై సమగ్ర విచారణ ప్రారంభించిన ఇంటెలిజెన్స్ విభాగం లోతుగా ఆరా తీస్తోంది.డ్రాఫ్ట్ దశలో బయటికి ఎలా పోతున్నాయి? బీఆర్ఎస్ కు సమాచారం ఇస్తున్నదెవరు? అన్నది నిగ్గుతేల్చే పనిలో ప్రభుత్వం పడింది.ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ ఫార్మేషన్ పాలసీ' వెనుక 5 లక్షల కోట్ల భూ కుంభకోణం ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో రూ. 50 వేల కోట్లను ముఖ్యమంత్రి తన జేబులో వేసుకోవాలని చూస్తున్నారని, ఇది దేశంలోనే అతి పెద్ద స్కాం అని విమర్శించారు. దీనిపై కౌంటర్ ప్రెస్ మీట్ పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు? తాము ఎలాంటి కొత్త జీవో ఇవ్వలేదని, బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జీవోనే తాము ఫాలో అవుతున్నామని స్పష్టం చేశారు. తాము ఇంకా అలాంటి జీవోనే ఇవ్వలేదంటూ వివరణ ఇచ్చారు. అయితే, "మీరు జీవో ఇవ్వకుండానే అది బీఆర్ ఎస్ కు ఎలా వెళ్లింది?" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా? మంత్రి దీనిపై దాటవేశారు.

ముసాయిదా దశలో ఉన్న అత్యంత గోప్యమైన జీవోలు ప్రతిపక్షానికి చేరుతుండటం 'ఇంటి దొంగల' పనే అని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ అంతర్గత సమాచారాన్ని ఎవరు లీక్ చేస్తున్నారు? కీలక దస్త్రాలు ఎలా బయటికి వెళ్తున్నాయ్? అనే అంశాలపై ఇంటెలిజెన్స్ విభాగం దృష్టి సారించింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

========================

# సొంత నియోజకవర్గాలపైనే మక్కువ... కేసీఆర్, రేవంత్....

మెదక్, నవంబర్ 26,

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అధికార పార్టీ నేతలు తమ సొంత నియోజకవర్గాలపై చూపే ప్రత్యేక శ్రద్ధ, ఆ ప్రాంతాలకు నిధుల కేటాయింపు విషయంలో అనుసరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత పదేళ్లుగా బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిద్దిపేట, గజ్వేల్, కేటీఆర్ ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్లకు నిధుల వరద పారిందనే ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్నారు కాబట్టి ఈ నియోజకవర్గాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే, అదే సమయంలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలను మాత్రం నిధులు అందక ఎండిపోయాయన్న విమర్శలు బలంగా వినిపించాయి. ఈ ధోరణి రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధికి అడ్డుగా నిలిచిందని అప్పట్లో ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆరోపించేవారు.ఇప్పుడు అధికార పగ్గాలు కాంగ్రెస్ చేతికి వచ్చాయి. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అయితే, ఆయన కూడా కేసీఆర్ బాటనే అనుసరిస్తున్నారనే విమర్శలు ఇప్పుడు కొత్తగా మొదలయ్యాయి. తాజాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌కు వరుస పర్యటనలు చేస్తూ, ఆ ప్రాంతానికి నిధుల వరద పారిస్తున్నారని సమాచారం. కొడంగల్ పర్యటనలో భాగంగా అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించి, మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే కాగా, అభివృద్ధి పనులన్నింటినీ దక్షిణ తెలంగాణ ప్రాంతానికే, ముఖ్యంగా వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకే తరలిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రాజెక్టుల కేటాయింపులు సైతం ఆ దిశగానే సాగుతున్నాయనే వాదనలు పెరుగుతున్నాయి.ఒక ముఖ్యమంత్రి తమ సొంత నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సహజమే అయినప్పటికీ, అది రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల అభివృద్ధిని, సమతుల్యతను దెబ్బతీయకూడదనేది ప్రజాభిప్రాయం. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై వచ్చిన విమర్శలనే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఎదుర్కొంటోంది. ప్రజలందరి పక్షాన నిలబడాల్సిన ముఖ్యమంత్రి, పాలనా యంత్రాంగం కేవలం సొంత నియోజకవర్గాలు లేదా ప్రాంతాల అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తే? ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయి. ప్రజల్లో అసంతృప్తి తలెత్తుతుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది.పదేళ్ల పాటు ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి మెదక్, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాలు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత పొందాయని భావిస్తున్న తరుణంలో, ఇప్పుడు దక్షిణ తెలంగాణలోని కొడంగల్, పరిసర ప్రాంతాలకు అదే స్థాయి ప్రాధాన్యత లభిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. ఇలా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నిధుల ప్రవాహం మారుతున్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, అన్ని నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సమాన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లేదంటే, ఈ 'సొంత నియోజకవర్గాల ప్రేమ' రాష్ట్ర అభివృద్ధికి, అన్ని ప్రాంతాల ప్రజల సంక్షేమానికి అడ్డంకిగా మారుతుంది.

# పవర్ షేరింగ్ గేమ్‌కు తెర...

బెంగళూరు, నవంబర్ 26,



కర్నాటక పవర్ షేరింగ్ గేమ్ కి తెరపడినట్లే కనిపిస్తోంది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య వివాదం ముగిసినట్లే అనిపిస్తోంది. ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు ముగుస్తుండగా కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ కి సీఎం సీటు అప్పగించాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. ఇదే క్రమంలో అటు సిద్ధరామయ్య, ఇటు డీకే వర్గం ఢిల్లీ వెళ్లి అధిష్టానం పెద్దలతో భేటీ కావటం ఆసక్తిని రేకెత్తించింది. అయితే, ఇంతలోనే ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించగా, ఆయనకు తామంతా సహకరిస్తామని డీకే శివకుమార్ తేల్చి చెప్పటంతో ఈ పొలిటికల్ డ్రామాకి తెరపడినట్లు కనిపిస్తోంది.ఇప్పటికే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ అయిన సిద్ధరామయ్య క్యాబినెట్ విస్తరణ కోసం అధిష్టానం నుంచి అనుమతి కోరారు. దీని ద్వారా మరో ఏడాదిన్నర పాటు తన సీఎం సీటు సేఫ్ అని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళు పూర్తి కావటంతో అధికార పంపిణీ జరగాల్సిందేనంటూ డీకే శివకుమార్ క్యాంప్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ఢిల్లీకి వెళ్లారు. సీఎం పదవికి డీకే శివకుమార్ అన్ని విధాలుగా అర్హుడని చెబుతున్నారు. ఈ వ్యవహారం నడుస్తున్న క్రమంలోనే డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ మరింత హీట్ పెంచింది.ఎక్కడ కృషి ఉంటుందో అక్కడే ఫలితం ఉంటుంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. డీకే ట్వీట్ వెనుకున్న మర్మం ఏంటో అని అంతా చర్చించుకున్నారు. ఇంతలో సిద్ధరామయ్య అధిష్టానం పెద్దల దగ్గర ఈ పంచాయితీ తేల్చుకోవటం, వెంటనే డీకే క్లారిటీ ఇవ్వటంతో ఈ వివాదం ఇప్పటికి ముగిసినట్లుగానే కనిపిస్తోంది. అయితే, డీకే వర్గం దీనికి ఒప్పుకుంటుందా? మళ్లీ అసంతృప్తి జ్వాలలు రగులుతాయా? అన్నది హాట్ టాపిక్ గా మారింది.కర్నాటకలో నాయకత్వ మార్పుపై పెద్ద ఎత్తున ఊహాగానాలు కొనసాగాయి. ఈ వ్యవహారం కాంగ్రెస్ శ్రేణుల్లో హీట్ పెంచింది. ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో మాట్లాడిన డీకే.. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ పదవిలో శాశ్వతంగా ఉండలేను అని అనడం చర్చకు దారితీసింది. దీంతో ఒక్కసారిగా పవర్ షేరింగ్ వ్యవహారం తెర మీదకు వచ్చింది. సిద్ధరామయ్య సీఎంగా రెండున్నరేళ్లు గడిచిపోయాయి, దీంతో ముఖ్యమంత్రి పగ్గాలు డీకేకి అప్పగించాలంటూ ఆయన వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సిద్ధరామయ్య సీఎం అయ్యారు. అయితే, రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని నాడు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. దీంతో నాయకత్వ మార్పుపై కొన్ని నెలలుగా విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో డీకే చేసిన వ్యాఖ్యలు హీట్ పెంచాయి. నాయకత్వ మార్పు గురించి కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెచ్చేందుకు డీకే మద్దతుదారులు ఢిల్లీకి కూడా వెళ్లినట్లు తెలుస్తోంది. డీకేకు సీఎం పగ్గాలు అప్పజెప్పాలని వారు కోరారట. అయితే, పూర్తి ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని ముందు నుంచి సిద్ధరామయ్య తెగేసి చెబుతున్నారు. చివరికి ఆయన అనుకున్నట్లే జరిగిందన్న అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# 12 రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్

న్యూఢిల్లీ, నవంబర్ 26,

దేశంలోని 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరగుతోంది. ఓటరు జాబితాను శుద్ధి చేస్తున్నారు. ఇందులో నకిలీ ఓట్లు, రెండు మూడు ఓట్లు ఉన్నవారిని తొలగిస్తున్నారు. సరైన పత్రాలు లేనివారిని, నకిలీ పత్రాలతో ఓటుహక్కు పొందినవారిని తొలగిస్తున్నారు. ఇందులో ఉత్తరప్రదేశ్ కూడా ఒకటి. నేపాల్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు అక్రమంగా వచ్చి గోరఖ్‌పూర్ నుంచి గౌతమ బుద్ధనగర్ వరకు లఖీన్‌పూరిఖేరీ, బెహ్రాయిచ్, ఫిల్‌బిత్ జిల్లాల్లో నేపాలీలు ఎక్కువ. సరిహద్దు జిల్లాల్లో మదరసాలు ఉన్నాయి. ముస్లింలు కూడా అక్రమంగా ఉంటున్నారు. పశ్చిమబెంగాల్ నుంచి పారిపోయిన బంగ్లాదేశీయులు ఉత్తరప్రదేశ్‌కు వస్తున్నారు. దీంతో యోగి ఆదిత్యనాథ్ అప్రమత్తమయ్యారు.పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారిని గుర్తించి డిటెన్షన్ సెంటర్లలో పెట్టాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. ఈ డిటెన్షన్ సెంటర్లు అసోంలో ఉన్నాయి. ఇప్పుడు యూపీలో కూడా ఏర్పాటు చేశారు. డిటెన్షన్ సెంటర్లలో అక్రమంగా వచ్చినవారిని ఉంచి.. వారి ఇంతకాలం ఎలా ఉన్నారు. ఏం చేశారు. నకిలీ పత్రాలు ఎలా పొందారు.. తదితర వివరాలు సేకరించి తప్పు చేస్తే శిక్ష విధిస్తారు. తర్వాత వారిని స్వదేశాలకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు యోగి నవంబర్ 22న కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని షామిలి, నోయిడా, సుల్తాన్‌పూర్, అలీఘడ్ ప్రాంతాల్లో నేపాల్, బంగ్లాదేశ్ మూలాలు ఉన్నవారు ఎక్కువగా ఉన్నవారు. పాకిస్తానీలు కూడా ఎక్కువగా ఉన్నారు. పాస్‌పోర్టు గడువు ముగిసినా అక్రమంగా ఉంటున్నారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఇది ముస్లిం లీగ్ రాజకీయాలకు కేంద్ర బిందువు. వలసవాదులను ఇంతకాలం ఏమీ అనలేదు. ఇప్పుడు ఎస్ఐఆర్‌తో ఏరివేస్తున్నారు.కొందరు అక్రమంగా పత్రాలు పొందినవారు ఉన్నారు.బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైంది. దీంతో 2026, 2027లో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఇప్పుడు ఎస్ఐఆర్ అమలు చేస్తున్నారు. నవంబర్ 4న ప్రక్రియ మొదలైంది. డిసెంబర్ 4 వరకు పూర్తి చేయనున్నారు. చనిపోయినవారిని తొలగిండం, వలస వెళ్లినవారి పేర్లు తొలగిండం, రెండు మూడు ఓట్లు ఉన్నవారిని గుర్తించి ఏరివేయడం జరుగుతోంది. అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్ష్యద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది.ఎస్ఐఆర్ ప్రక్రియను పశ్చిమబెంగాల్, కేరళ వ్యతిరేకిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ దీనిపై పెద్ద పోరాటమే చేస్తున్నారు. కానీ ఏవీ ఫలించడం లేదు. కోర్టును ఆశ్రయించినా ఉపశమనం దక్కలేదు. దీంతో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించి ఏరివేస్తున్నారు. కొందరు పారిపోతున్నారు. ఇక కేరళ కూడా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడ కూడా నకిలీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో కేరళ ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది

# లోకల్ వ్యూహాల్లో నేతలు

హైదరాబాద్, నవంబర్ 26, (

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు వేళయింది. వరసగా పంచాయతి, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. జీహెచ్ఎంసీలో పై చేయి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ ను ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరించడమే కాకుండా వార్డుల సంఖ్య కూడా పెరగనుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం లభించింది. ఈసారి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను హస్తగతం చేసుకునేందుకు అవసరమైన వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది... ఇక పంచాయతీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు వీలుగా కాంగ్రెస్ ఇప్పటికే అనేక వరాలు ప్రకటించింది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీని ప్రారంభించింది. ప్రధానంగా మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకుని ఈ నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే తీసుకుందని చెప్పాలి. దీంతో పాటు అనేక జిల్లాలకు సంబంధించిన కీలకమైన ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికల వ్యూహంలో భాగంగానే లోకల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాలు తీసుకుందని అనుకోవచ్చు. బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతుంది. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన వరసగా ఇక నియోజకవర్గాల స్థాయి పర్యటనలు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు ఇప్పటికే కేటీఆర్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు.త్వరలోనే ఆయన టూర్ షెడ్యూల్ ను వెలువరించే అవకాశాలున్నాయి. బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. బీజేపీ ముఖ్యనేతలతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమావేశం నిర్వహించారు. లోకల్ ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వంటి వాటిపై రామచందర్ రావు నేతలతో చర్చించారు. మొత్తం మీద మరో మూడు నుంచి నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల హీట్ ఉండనుంది.

3 దశల్లో ఎన్నికలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థలకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని షెడ్యూల్ ప్రకటించారు. నేటి నుంచి తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. రాష్ట్రంలోని 31 జిల్లాలకు సంబంధించి 12,733 గ్రామ పంచాయతీలకు, 1,12,288 వార్డులకు సంబంధించి ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. మూడు విడతల్లో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల్లో 11, 14, 17 తేదీల్లో జరగనున్నాయి.. తొలి దశ ఎన్నికలకు సంబంధించి రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. రెండు రోజుల వ్యవధిలో మూడు విడతల్లో ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. రాష్ట్రంలో 1.66 కోట్ల మంది ఓటర్లు ఈ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాణికుమిదిని తెలిపారు. ఏదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం కౌంటింగ్ నిర్వహించనున్నారని రాణికుముదిని పేర్కొన్నారు. అదే రోజు పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా జరగనున్నాయి

# కాంగ్రెస్ ఏకగ్రీవాలకు 25 లక్షలు

హైదరాబాద్, నవంబర్ 26, (న్యూస్ పల్స్)

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. మరోవైపు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలకు వెళ్లకుండా ఏకగ్రీవం చేయడంపై దృష్టిపెట్టారు. ఇప్పటికే ఏకగ్రీవ పంచాయతీలకు నగదు ప్రోత్సాహకం ఇస్తామని మంత్రులు ప్రకటిస్తున్నారు. తాజాగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బంపర్ ఆఫర్ ఇచ్చారు.తన నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీం చేస్తే రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు. అయితే ఏకగ్రీవం అయ్యే సర్పంచ్ కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి అయి ఉండాలని కండీషన్ పెటారు. ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తే.. తాను మరో రూ.15 లక్షలు ఇస్తానని ప్రకటించారు. మొత్తం రూ.25 లక్షలు వస్తాయని తెలిపారు. మొత్తం గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నిధులను తన ఎమ్మెల్యే ఫండ్, తన కూతురు ఎంపీ ఫండ్ నుంచి ఇస్తానని ప్రకటించారు.కడియం ఆఫర్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఇది ప్రలోభ పెట్టడవే అని పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం కూడా రూ.10 లక్షలు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా ఎన్నికల ఖర్చు తగుగ్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఇక తాజాగా కడియం సొంతంగా రూ.15 లక్షలు ప్రకటిచడం ప్రలోబపెట్డవే అని మండిపడుతున్నారు. గ్రామాల్లో మాత్రం ఈ ఆఫర్ బాగుందని చర్చించుకుంటున్నారు.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా గ్రామీణుల్లో ఎక్కువగా కోపంగా ఉన్నారు. దీంతో ఎన్నికలకు వెళిలే గెలుపు అంత ఈజీ కాదని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అందుకే ఏకగ్రీవంవైపు మొగ్గు చూపుతున్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థులనే ఎన్నుకోవాలని కండీషన్ పెట్టడంపై మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు వచ్చిన ఆఫర్‌ను వినియోగించుకుందాం అని భావిస్తున్నారు.

# టైట్ షెడ్యూల్

హైదరాబాద్, నవంబర్ 26

తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన హడావిడి షెడ్యూల్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదు" అంటూ రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసి, కేవలం కొద్ది గంటల వ్యవధిలోనే నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. ఈరోజు నోటిఫికేషన్ ఇచ్చి, నవంబర్ 27వ తేదీనే తొలి విడత నామినేషన్ వేయమంటే, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు కనీసం తమ దరఖాస్తు పత్రాలను సిద్ధం చేసుకోవడానికి, ముఖ్య నాయకులతో సంప్రదించడానికి, ప్రణాళికలు రూపొందించడానికి కూడా సమయం లేకుండా పోయిందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మూడు విడతల్లో ఎన్నికలుతెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి:

తొలి విడత ఎన్నికలు: డిసెంబర్ 11వ తేదీ

రెండో విడత ఎన్నికలు: డిసెంబర్ 14వ తేదీ

మూడో విడత ఎన్నికలు: డిసెంబర్ 17వ తేదీ

# ముందుకు పడని ఫ్యూచర్ సిటీ అడుగులు



హైదరాబాద్, నవంబర్ 26, (

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ అని ప్రకటించారు. తర్వాతా ఫ్యూచర్ సిటీని ప్రకటించారు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన భారీ ప్రణాళికలు ప్రకటించారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఫ్యూచ్ సిటీ ఇందులో ముఖ్యమైనవి. కానీ ఈ ప్రాజెక్టులు దేంట్లోనూ అడుగు ముందుకు పడలేదు. ముచ్చెర్ల పల్లి ప్రాంతంలో 30,000 ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని విదేశీ పర్యటనల్లో ప్రచారం చేశారు. పెద్ద ఎత్తున పెట్టుబడులతో రావాలని కోరారు. కానీ ఇప్పటికీ అక్కడ పెద్దగా పురోగతి కనిపించడం లేదు. ఫ్యూచర్ సిటీని 30వేల ఎకరాల్లో రేవంత్ ప్రకటించారు కానీ ఇప్పటి వరకూ మాస్టర్ ప్లాన్ లేదు. దీనికి కారణం పూర్తి స్థాయిలో భూసేకరణ జరగకపోవడమే. గత ప్రభుత్వం ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములతో ప్రస్తుతానికి కొన్ని కేటాయింపులు చేశారు. కానీ రేవంత్ భారీ ప్రణాళిక ప్రకారం ఇంకా భారీగా భూములు సేకరించాల్సి ఉంది. అలా సేకరించాలంటే రైతులకు అక్కడ పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని చూపించాలని అనుకుంటున్నారు. అందుకే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ముగింపులో భాగంగా ఇన్వెస్టర్ల సమ్మిట్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఎలాంటి ప్రతిష్టాత్మకమైన సమావేశం అయినా హైటెక్స్ లేకపోతే మరో అదే స్థాయి కన్వెన్షన్‌లోనో నిర్వహిస్తారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఉన్నాయి..అందుకే నాలుగో సిటీగా.. ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తున్నానని.. తరచుగా చెప్పేవారు. తెలంగాణలో పెట్టుబడులకు ప్రముఖ సంస్థలు వస్తే.. ముందుగా ఫ్యూచర్ సిటీనే ఆప్షన్ గా చెప్పేవారు. ఇప్పుడు అక్కడ కొన్ని సంస్థలకు భూముల కేటాయింపులు అయ్యాయి. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అధారాటీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. స్కిల్ యూనివర్శిటీని నిర్మిస్తున్నారు. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ మరో వైపు విస్తరించాలని రేవంత్ పట్టుదలగా ఉన్నారు. 10 సంవత్సరాల్లో 'న్యూయార్క్'లా మారేలా చేస్తామని చెబుతున్నారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించడం, నెట్-జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ భారీ సంస్థల పెట్టుబడుల ప్రకటన రాలేదు. సీఎం సింగరేణి కాలరీస్ ను 10 ఎకరాల్లో కార్పొరేట్ గ్లోబల్ ఆఫీస్ నిర్మించాలని ఆదేశించారు . వాటితో పాటు మరికొన్ని ప్రభుత్వ సంస్థలే కార్యాలయాలు నిర్మించనున్నాయి. కానీ ఇప్పటి వరకూ అక్కడ ప్రైవేటు సంస్థల పెట్టుబడుల గురించి పెద్దగా ప్రకటనలు రాలేదు. అమరావతితో పాటు గుజరాత్, కర్ణాటకల్లో కూడా ఇలా ప్రత్యేక సిటీలు కట్టే ప్రణాళికలను అక్కడి ప్రభుత్వాలు అమలు చేసుతన్నాయి. రేవంత్ కూడా అలా ఓ సిటీని నిర్మించాలని అనుకుంటన్నారు. అక్కడ ఇంకా ఏమీ లేకపోయినా ఇన్వెస్టర్ల ఘనంగా సదస్సు నిర్వహించి భవిష్యత్ లో అక్కడే ఓ గొప్ప నగరం ఉండబోతోందని ఆయన పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేందుకు గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఆయన ఫలితాలు విజయవంతం అవ్వాలంటే ముందుకు ఫ్యూచర్ సిటీకి అవసరమైన భూములు సేకరించాలి. మాస్టర్ ప్లాన్ రెడీ చేయాలి. కానీ ముందుగానే రేవంత్ ఫ్యూచర్ సిటీని ట్రాక్ ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత సక్సెస్‌అవుతుందో మాత్రం అంచనా వేయడం కష్టంగా మారుతోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

---------------

# అర్ధరాత్రి గస్తీ...పోలీసింగ్ బలోపేతం...

## -సమస్యాత్మకమైన ప్రాంతాల్లో తనిఖీలు -సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):

అర్ధరాత్రి గస్తీ నిర్వహిస్తూ, రాత్రి పోలీసింగ్ ను సిపి గౌస్ అలం ఆధ్వర్యంలో పీపుల్స్ వెల్ఫేర్ పోలీసింగ్ చొరవ తో బలోపేతం చేశారు. రాత్రి పూటభద్రత, జవాబుదారీతనం, పౌరబద్రతను మెరుగుపరచడంలో బాగంగా నగరంలోనీ కొన్ని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో సిపి స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నగరంలో ?మంగళవారం రాత్రి 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు కరీంనగర్ లోని పాలు డివిజన్ లో అర్ధరాత్రి గస్తీ నిర్వహించారు.

రౌడీషీటర్లకు హెచ్చరికలు

?సీపీ ఆధ్వర్యంలో కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ-షీటర్ల నివాసాలను సందర్శించారు. రౌడీ షీటర్ల గత నేరచరిత్ర, ప్రస్తుత వృత్తి, జీవనశైలి గురించి అడిగి తెలుసుకున్నారు. తిరిగి నేర కార్యకలాపాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో కూడిన జీవితాన్ని గడపాలని, సమాజంలో బాధ్యతాయుతమైన సభ్యులుగా మారాలని వారికి సూచించారు.

కీలక ప్రాంతాలలో తనిఖీ:

కమీషనరేట్, తెలంగాణ చౌక్, కమాన్, కోతిరాంపూర్, గణేష్ నగర్ వంటి ప్రాంతాలలో ప్రధాన రోడ్లు, కీలక జంక్షన్లు , సున్నితమైన ప్రదేశాలను పరిశీలించారు. హోటళ్ళు, దుకాణాల యజమానులతో మాట్లాడి, అనుమతి పొందిన, గంటలకు మించి పనిచేయవద్దని హెచ్చరించారు.

పోలీస్ సిబ్బంది పనితీరు సమీక్ష

?తనిఖీల్లో భాగంగా సీపీ, గస్తీ సిబ్బంది, విధుల్లో ఉన్న అధికారులతో వ్యక్తిగతంగా సంభాషించారు. పెట్రోల్ పాయింట్లు, ప్రతిస్పందన సమయాలు, రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపడం, అనుమానిత వ్యక్తుల తనిఖీలు, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ పరికరంతో వేలిముద్రలు, సమస్య పరిష్కార ప్రక్రియలను సమీక్షించారు. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో, కార్యాచరణ సంసిద్ధతను నిర్ధారించడానికి స్టేషన్ జనరల్ డైరీ, రాత్రి ఎంట్రీలు, డ్యూటీ రోస్టర్‌లు,హాజరు రికార్డులను పరిశీలించారు.



సీపీ ప్రకటన

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు రాత్రిపూట పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి నిరంతర ప్రయత్నాలలో భాగమని పేర్కొన్నారు. ఈ క్షేత్ర సందర్శనలు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం, ప్రతిస్పందనను మెరుగుపరచడం, రాత్రి వేళల్లో పౌరుల భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా చేపడుతున్నామన్నారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహించాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, ప్రజల భద్రత, పోలీసు పనితీరుపై విశ్వాసాన్ని కొనసాగించడానికి అప్రమత్తమైన పర్యవేక్షణ, త్వరిత ప్రతిస్పందన అవసరమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, నిగ్బట్ పెట్రోలింగ్ అధికారులు, బ్లూ కోల్ట్స్, క్విక్ రియాక్షన్ టీం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోవెలలో నెలవై ఉన్న శ్రీ ధర్మశాస్తాకు ఘనంగా అభిషేకం

మణుగూరు, నవంబర్ 26 (భారతశక్తి): మున్సిపాలిటీ పరిధిలోని పాత మణుగూరులో స్వయంబుగా వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శివాలయం పీఠంలో గురుస్వాములు యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్రే వెంకటేశ్వరరావు( కిరణ్) స్వామి బుధవారం శ్రీ మణికంఠుడికి అష్టాదశ ద్రవ్యాలు, మూలికలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా గణపతి,



షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర శత నామావళి నామాలతో యాకయ్య గురుస్వామి వర్రే వెంకటేశ్వరరావు (కిరణ్) స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన బుధవారం పర్వదినం పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని జలంతో శుద్ధి చేసి వివిధ రకాల పండ్ల రసాలు, అష్టమూలికల తైలం, పన్నీరు, పంచామృతాలతో శాస్తా సన్నిధిలో అభిషేకం.. ధర్మ శాస్తా కోవెలలో అభిషేకం.. అనే గానంతో కన్నుల పండుగగా అష్టాభిషేకం నిర్వహించారు. గంగజలం, పసుపు, కుంకుమ, గంధం, విభూధితో శుద్ధి చేసిన జలంను దోషాలు తొలగించాలని మాలధరించిన అయ్యప్ప స్వాములపై చల్లి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా యాకయ్య గురుస్వామి మాట్లాడుతూ.. అష్టాదశ మూలికలు ఆరోగ్యానికి, శ్రేయస్సుకు ప్రతీకలుగా భావిస్తారన్నారు. వీటితో చేసే అభిషేకం వల్ల భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలుగుతాయని తెలిపారు. అష్టాదశ మూలికలతో అయ్యప్పకు అభిషేకం చేయించడం వలన మూలికాభిషేకం అని అంటారన్నారు. ఈ అభిషేకం కోసం పాలు, తేనె, పంచామృతం, విభూతి,గంధం, పసుపు, కుంకుమ వంటి పదార్థాలతో పాటు, అష్టాదశ మూలికలు అయ్యప్పకు ప్రీతికరమైనవని తెలియజేశారు. శ్రీ మణికంఠుడికి వర్రే వెంకటేశ్వరరావు (కిరణ్)స్వామి గంగాభవని దంపతులు ప్రియభక్తులు కావడంతో నివాసంలో ఆరాధన ఏర్పాటు చేశారు. యాకయ్య గురుస్వామి మధురమైన కంఠంతో భజన పాటలు పాడి అయ్యప్పస్వామిని వైమరిపించారు. అనంతరం మాలధరించిన స్వాములకు రుచికరమైన వంటకాలతో భిక్షను ఏర్పాటు చేసి తాంబూలం అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం పీఠం గురుస్వాముల నూకాలపాటి నాగేశ్వరరావు, బోడ బాలు, ఈరెల్లి సత్తి, మోర్ శ్రీను, సదానందం, నరేంద్ర రెడ్డి, కనుకు రమేష్, కన్నె, కత్తి, గంట, గధ, పెరు స్వాములు పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 26: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూరాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. (%జశీఅర్‌ఱ్‌బ్‌అశీఅ ఋఎ ాశ్రీవఎస్త్రవ)%భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాకసామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ:సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిబీఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని ,అంతస్తుల్లోనూ,అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి,వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికిబీ మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అనువర్తిత గణితంలో శ్రీనివాసరెడ్డికి పీహెచ్డీ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 26:

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రవాహ సమస్యల సంఖ్యా విశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం వివిధ ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో ముఖ్యమైన అనువర్తనాలను కలిగి ఉన్న న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రస్ఫుటిస్తోందన్నారు.



# భారత రాజ్యాంగంపై ప్రతి భారతీయ పౌరుడికి అవగాహన ఉండాలి: మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్

పోరుమామిళ్ళ, భారతశక్తి ప్రతినిధి, నవంబర్ 26:మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగ మల్లేశ్వరి, రాష్ట్ర అధ్యక్షులు కొమ్మతోటి పౌలు, కడప జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్ గార్ల ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో "రాజ్యాంగ దినోత్సవం"పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు గల నవభారత నిర్మాత,రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి భారత రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను మరియు రాజ్యాంగ రూపకర్త అయినటువంటి అంబేద్కర్ గారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రతి భారతీయ పౌరుడికి అవగాహన ఉండాలని అప్పుడే చట్టాలు మరియు హక్కుల పై అవగాహన వస్తుందని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని విద్యార్థి దశ నుంచే పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశాలుగా రాజ్యాంగాన్ని బోధిస్తే ప్రతి పౌరుడు కి ప్రభుత్వ విధి విధానాలు మరియు పౌరుల హక్కుల గురించి అవగాహన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల ఓబులేసు,నాగదాసరి బాలసుబ్బయ్య,ముత్యాల రమణ,పల్లె రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## -ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు

## -వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారుకమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు.

ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలనలి నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహారణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణలి పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 26( భారత శక్తి ): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని అధికారులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగ



రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులను కాపాడే మహత్తర పత్రంగా నిలిచిందన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగం మార్గదర్శకమని పేర్కొన్నారు. పౌరులందరూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి రాజ్యాంగ విలువలను పాటిస్తూ పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తేనే మంచి పాలన సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు.

అనంతరం కలెక్టర్ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుల పిలుపు

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ గీతా భవన్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి ముకుంద రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు లు మాట్లాడారు. 29 రకాల కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చింది. దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. లేబర్ కోడ్ వలన ఉద్యోగ భద్రత ఉండదు, కార్మిక శాఖకు పాత్ర లేదు. చట్ట పరిధికి వెలుపల కర్మాగారాలు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 90% కార్మికులకు నియామక పత్రాలను ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. లేబర్ కోడ్ లు బానిసత్వ పత్రాలు! ఇప్పటి వరకు, గొప్ప త్యాగాల ద్వారా సాధించుకున్న చట్టాల కొద్దిపాటి రక్షణ, హక్కులు మొత్తం తీసివేయబడ్డాయి. యూనియన్ల ఏర్పాటు చేసుకోవడం, సమ్మె చేయడం ఆసాధ్యంగా మార్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థ లోతైన సంక్షోభం నుండి బయటపడటానికి కార్మికుల రక్తాన్ని పీల్చుకోవడానికి యజమానులకు లైసెన్స్ ఇచ్చారు. స్కీమ్ వర్కర్లతో సహా కోట్లాది మంది కార్మికులు కనీస వేతనానికి దూరంగా ఉన్నారు. కార్మిక చట్టం - భద్రతను నిర్ధారించడానికి ఎటువంటి చట్రం లేకుండా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలు అసురక్షిత పరిస్థితుల్లో పనిచేయవలసి వస్తుంది! అసమాన ఒప్పందాలు, సమాన పనికి తక్కువ వేతనాలు, వేధింపులు, రక్షణ లేని పని ప్రదేశాలు, ప్రసూతి ప్రయోజనాలు లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించడానికి కోడ్ లలో ఏమీ లేదు. ఆర్ఎస్ఎస్-బిజెపి మహిళా వ్యతిరేక భావజాలం "లింగ సమానత్వం"ను కేవలం ఒక నినాదంగా మార్చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు అవలంబిస్తుందన్నారు. రైతు మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి మూడేళ్లయిన హామీని నెరవేర్చలేదు అన్నారు. అంతే కాకుండా నూతన వ్యవసాయ ముసాయిదా చట్టం పేరుతో వ్యవసాయ మార్కెట్లను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు రైతుల భూములను దరా దత్తం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి ఎకరాకు 7 కింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుందని, మిగతా పత్తిని ఎవరు కొనుగోలు చేయాలని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టం నిధులను తగ్గించి వేసి ఆన్లైన్ పేరుతో అనేకమంది జాబ్ కార్డును తీసివేసి కూలీలను తగ్గించి వేస్తుందని ఉపాధి హామీ పనులకు నిధులు కోత పెడుతుందని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా సంస్కరణలు తీసుకువస్తూ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఇప్పటికైనా కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రానున్న రోజులలో తబ్బంద కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలను ఐక్యం చేస్తూ పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మిల్కూరి వాసుదేవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కవంపల్లి అజయ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంపల్లి సాగర్, టి సురేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, సిఐటియు జిల్లా నాయకులు జనగామ రాజమల్లు, ఎం శ్రీలత, జి రాజేశం, గుండా శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ అశోక్, గుండేటి వాసుదేవ్, %జష్ట్ర% రాములు, %జీ% జనార్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాయికంటి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిపాలన తీసుకున్న ఏర్పాట్లు, అనుసరించాల్సిన చర్యలపై సమీక్ష: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 26 (భారత శక్తి) పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిపాలన తీసుకున్న ఏర్పాట్లు, అనుసరించాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియాతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతం, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 3 దశలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, పోలింగ్ సామగ్రి పంపిణీ వంటి ప్రతీ అంశాన్ని మండల వారీగా సమీక్షిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు అందించినట్లు వెల్లడించిన కలెక్టర్, ఎన్నికల సంబంధిత ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖతో సమన్వయం పెంచి తగిన భద్రతా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించడంలో ఎలాంటి రాజీ ఉండదని, ఉల్లంఘనలు గమనించిన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ భైంసా సబ్ కలెక్టర్



సంకేత్ కుమార్, ఎస్పీ అవినాష్ కుమార్, డి పి ఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంజన్ కుమార్

### పిసిసి అధ్యక్షులు నియామక పత్రం అందజేత

కరీంనగర్,నవంబర్ 26(భారస్తశక్తి ప్రతినిధి):



కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీ సీనియర్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా నిజామాబాదులోని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో అంజన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం డిసిసి కార్యాలయంలో కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ శ్రేణుల సమక్షములో పదవీ బాధ్యతల స్వీకరణ పత్రంపై సంతకం చేసినారు.

ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రంలోని 36 జిల్లాలకు నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందనీ, తనకు అవకాశం కల్పించిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంలకు పాదాభివందనాలు చేస్తున్నానని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం కోసం కార్యకర్తలతో ఏకమై సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష స్థాయి వరకు ఎదగడం అనేది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవుతుందని, ఈ నియామకంతో తమ భవిష్యత్తు పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మనోధైర్యం పెరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ దళిత సామాజిక వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యచరణ ప్రారంభించిందని, గతంలో నా స్థానంలో పనిచేసిన నాయకుల, కార్యవర్గ సభ్యుల సూచనలను, కష్ట కాలంలో పార్టీ కోసం కష్టపడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తను గౌరవిస్తూ వారందరితో సమిష్టిగా పనిచేస్తానని, అందరి సహకారంతో కరీంనగర్ నగరపాలక సంస్థలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని నాకు ఇంతటి గురుదర బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన వైద్యుల అంజన్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ ,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ లు శుభాకాంక్షలు తెలిపిరూ.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, సిరాజ్ హుస్సేన్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, లింగంపల్లి బాబు, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రోళ్ళ సతీష్, అబ్దుల్ రెహమాన్, సాయిని తిరుపతి, చారగొండ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, కొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలీ -కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి గౌస్ అలం

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):

స్టేషన్ లో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సిపి గౌస్ అలం ఆదేశించారు.

బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ కమీషనర్‌కు స్వాగతం పలికి, సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం



సిపి పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులు, గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.

నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాంబమూర్తి,చీనా నాయక్ , సంజీవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోడ్: నిర్మల్ లో బ్యానర్లు, పోస్టర్ల తొలగింపు సోన్ కార్యదర్శి లక్ష్మణ్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (భారత శక్తి): స్థానిక సంస్థల ఎన్నికల కోడ్: నిర్మల్ లో బ్యానర్లు, పోస్టర్ల తొలగింపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో, నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో రాజకీయ పార్టీల బ్యానర్లు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లను తొలగిస్తున్నట్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ టి. లక్ష్మణ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ పాటించాలని, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టారు.

## ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### - సంగారెడ్డి అంబేద్కర్ లా కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 26 :



మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు...ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ వర్ణ మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో న్యాయ సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకుని ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


## హామీల అమలు తీర్చని కాంగ్రెస్ బీజేపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నిరసిస్తూ వావిలాలపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి కొమ్మెర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు 41 డివిజన్ వావిలాల పల్లెలో ఇంటింటికి వెళ్లి ప్రతి బూతులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు సేకరించడం జరిగింది. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే వంద రోజులలో ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తానని కోతలు కోసి 700 రోజులైనా అమలు చేయలేదు. మహిళలకు 2500 , వృద్ధాప్య దివ్యాంగుల బీడీ కార్మికుల 4000 పింఛను గ్యాస్ సిలిండర్ 500 తులం బంగారము ఎవరికి ఇవ్వలే మోసం చేసిందిపథకాలన్నీ పేజీకే పరిమితమైనది. ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు బండారి ఆంజనేయులు , బూతు ప్రెసిడెంట్లు గిన్నె శ్రీనివాస్, రాయి రాము , సుగురు శ్రీకాంత్ సాగర్, తాళ్ల సురేందర్ గౌడ్, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ??

# ప్రకృతి సాగుతో.. ఆరోగ్య భాగ్యం..!

## 27 నుంచి వాట్సాప్ లో టీటీడీ వైకుంఠ ఏకాదశి టోకెన్లు నమోదు

తిరుపతి జిల్లా ప్రతినిధి, 26 నవంబర్ (భారత శక్తి) : వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి, నూతన సంవత్సరం



సందర్భంగా మొదటి మూడు రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అంటే డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీలకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా ఉచిత సర్వ దర్శన టోకెన్లను ఆన్ లైన్ లో కేటాయించనున్నారు. కుటుంబ సభ్యులందరికీ అందుబాటులో ఉండే విధంగా 1o3 విధానంలో టోకెన్లు జారీ చేస్తారు.

నవంబర్ 27 నుండి డిసెంబర్ 1వ తేది వరకు ఎలక్ట్రానిక్ డిప్ నమోదుకు అవకాశం

మొదటి మూడు రోజులకు వైకుంఠ ద్వారా దర్శనాలకు నవంబర్ 27వ తేది ఉదయం 10 గంటల నుండి డిసెంబర్ 1వ తేది సాయంత్రం 5 గంటల వరకు

టీటీడీ వెబ్ సైట్ https://ttdevasthanams.ap.gov.in/

ఆపిల్ మొబైల్ యాప్ https://apps.apple.com/in/app/ttdevasthanamsవాట్సాప్ లో ఏపీ గవర్నమెంట్ బాట్ లో టీటీడీ ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్ కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వాట్సాప్ బాట్ 9552300009 లో నమోదు చేసుకునే విధానంవాట్సాప్ బాట్ ద్వారా ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకునే భక్తులు ఏపీ గవర్నమెంట్ సర్వీసెస్ నెం: 9552300009 కు ముందుగా గోవిందా లేదా హాయ్ అని మెసేజ్ చేయాలి. అనంతరం ఇంగ్లీష్, తెలుగు భాషలను సెలక్ట్ చేసుకోవాలి. ఇంగ్లీష్ కోసం %EN%, తెలుగు కోసం TE అని రిప్లై ఇవ్వాలి.అనంతరం మీరు ఎంచుకున్న భాషలో సర్వీసెస్ విండో కనిపిస్తుంది. ఆ సర్వీసెస్ విండోను ఓపెన్ చేసుకుని టీటీడీ టెంపుల్ సర్వీసెస్ ను ఎంపిక చేసుకోవాలి. తర్వాత టీటీడీ టెంపుల్ సర్వీసెస్ ఓపెన్ చేయగానే వైకుంఠ ద్వార దర్శనం (డిప్) రిజిస్ట్రేషన్ అనే ఆప్షన్ వస్తుంది. ఇక్కడ ఇంగ్లీష్, తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాష లను ఎంపిక చేసుకుని కన్ఫర్మ్ చేయాలి. తర్వాత చిరునామా, పిన్ కోడ్ నమోదు చేయాలి.అనంతరం డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదిల్లో మీకు దర్శనం కావాల్సిన రోజులను లేదా మూడు రోజులను ప్రయారిటీగా ఎంపిక చేసుకోవచ్చు. తర్వాత భక్తుల ఆధార్ కార్డులో ఉన్న విధంగా పేరు, వయస్సు, లింగం, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేయాలి. ఆ తర్వాత వివరాలను సరి చూసుకుని SUBMIT చేయాల్సి ఉంటుంది. ఒకసారి నమోదు చేసిన పేర్లను మార్చడానికి వీలు పడదులి.ఆధార్ నంబర్, పిన్ కోడ్ ను తప్పుగా నమోదు చేస్తే మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. భక్తుల వివరాలు విజయవంతంగా SUBMIT చేయగానే ACKNOWLODGEMENT మెసేజ్ వస్తుంది. ఆ మెసేజ్ రిఫరెన్సు నెంబర్ గా పరిగణించడం జరుగుతుంది. మొబైల్ నెంబర్, ఆధార్ కార్డుకు ఒకసారి మాత్రమే రిజిస్ట్రేషన్‌లి కు అవకాశం ఉంటుంది.డిప్ లో కుటుంబం మొత్తానికి టిక్కెట్‌డిసెంబర్ 2వ తేదిన మధ్యాహ్నం 2 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు భక్తులకు అందించబడతాయి.కుటుంబం లోని 1o3 అంటే నలుగురు దర్శనం పొందుతారు. మొదటి మూడు రోజులు SED, శ్రీవాణి దర్శనాలు రద్దులివైకుంఠ ద్వార దర్శనాల్లో మొదటి మూడు రోజులైన డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదిల్లో SED, శ్రీవాణి దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలనులి టీటీడీ రద్దు చేసింది. ఈ పది రోజుల పాటు, తిరుమల మరియు తిరుపతి విమానాశ్రయంలో లిఆఫ్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయబడవు.తిరుపతిలో టోకన్ల జారీ ఉండదు వైకుంఠ ద్వార దర్శన రోజులైన డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజులు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీ జరగదు.

జనవరి 2 నుండి 8వ తేది వరకు మాత్రమే వైకుంఠం నుంచి దర్శనం

వైకుంఠ ద్వార దర్శనాల్లో చివరి ఏడు రోజులైన జనవరి 2 నుండి 8వ తేది వరకు లివైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 ద్వారా భక్తులకు సర్వ దర్శనంలి కల్పించనున్నారు.

భక్తులు టోకెన్లు లేకుండా నేరుగా దర్శన క్యూలైన్లలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. ఈరోజుల్లో సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయబడవని తెలియజేయడమైనది.

## ప్రకృతి విధానంలో ఉద్యాన సాగుకు ప్రోత్సాహం

### రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 26: ఉద్యాన పంటలు సాధారణ పంటలతో పోలిస్తే ఎంతో లాభదాయకమైనవని, తక్కువ మట్టిలో అధిక దిగుబడి సాధించగలవని వ్యవసాయ నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు జిల్లా రైతుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో ఏర్పాటు చేసిన చేసిన రైతు సమావేశాల్లో.. వ్యవసాయం, ప్రకృతి సేద్యం, సహజ సాగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో.. ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో.. సీఎన్ఎస్ఎఫ్ డిపిఎం ఎస్.వి. ప్రవీణ్ కుమార్, ఆర్ వైఎస్ఎస్ థీసిస్ లీడర్ సురేష్ బాబు, మాస్టర్ ట్రైనర్లు ప్రతాప్, భాస్కర్ రెడ్డి ఆర్.ఎస్.కె. విఎఎ కిషోర్ నాయక్, విఎల్ ఏ హుసేన్ మహమ్మద్, ఐసీఆర్ పి నరసింహ, ఎఫ్ఎస్ బుజ్జి బాబు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నా.. మీ కోసం..!!

వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు ప్రతీ రైతు ఇంటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై వివరించడం జరుగుతోంది. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు వర్క్ షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.



అన్ని రకాల పంటలకు అనుకూలమైన వాతావరణం కలిగిన వైఎస్ఆర్ కడప జిల్లాలో.. 45, 214 హెక్టార్లలో వివిధ రకాల వ్యవసాయ పంటలు, 58,382 హెక్టార్లలో ఉద్యాన పంటలు, సాగులో ఉండగా.. 25,152 హెక్టార్లలో కూరగాయలు, 8, 717 హెక్టార్లలో స్పైసెస్, 2,404 హెక్టార్లలో పూల తోటలు సాగులో ఉన్నాయి. అందులో 38,355 మంది రైతులు 46,718 ఎకరాల్లో ప్రకృతి సాగు పద్ధతులను అవలంభిస్తూ ఆరోగ్యకరమైన కాలుష్యరహిత దిగుబడులను పొందుతున్నారు.

అంతర పంటలు ఇలా...

తోటల సాగు అంటే కేవలం మామిడి, జీడి, కొబ్బరి మాత్రమే కాకుండా జామ, సీతాఫలం, నిమ్మ, నేరేడు, రేగు, మునగ, గులాబీ, మల్లెపూల సాగు, ఆయుర్వేద, సుగంధ తైల మొక్కల సాగు చేయవచ్చు. ఈ పంటలు తక్కువ నీటితో పెరిగే సామర్థ్యం కలిగి.. బీడు భూములకు ఎంతో అనువుగా ఉంటాయి. పదే పదే నాట్లు వేసుకునే అవసరం లేకుండా చాలా ఏళ్ల వరకు ఆదాయం వస్తుంది. వార్షిక పంటలు వేశాక ఆదాయం రావడానికి రైతుకు సమయం పడుతుంది. దీని నుంచి బయటపడేందుకు కూరగాయలు, బొప్పాయి, అరటితోపాటు పసుపు, అల్లం వంటి అంతర పంటలను పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చు. తోటల సాగు వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మొక్కల పెంపకం, కోత, నిల్వ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వంటి వివిధ దశల్లో ఉపాధి లభిస్తుంది.

ప్రకృతి సాగులో ఉద్యాన పంటలకు ఆదరణ..

కాగా ఉద్యాన పంటల సాగుకు అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. పూల తోటలల్లో చేమంతి, గులాబీ, లిల్లీ, మల్లె, కనకాంబరం, బంతిపూల పూలను విస్తృతంగా సాగు చేస్తున్నారు. పండ్ల తోటల పరంగా చుస్తే.. వేలాది ఎకరాల్లో మామిడి, అరటి, చీనీ, బొప్పాయి, సపోటా వంటి పంటలు కూడా విస్తృతంగా సాగుచేస్తున్నారు. అలాగే వేలాది ఎకరాల్లో ఉల్లి, మిర్చి, ధనియాలు, పసుపు మొదలైన మసాలా (స్పైసెస్)పంటలు విస్తృతంగా సాగులో ఉన్నాయి. బహుళ పంటలను సాగులోకి తెచ్చి.. తక్కువ ఖర్చుతోనే.. రసాయనాలు లేని.. సహజ విధానాల్లో సాగు చేయడం వంటి అంశాలపై రైతుల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలను పెంపొందించడం జరుగుతోంది.

ఆయా పంటల్లో రసాయనాలు లేని సహజసిద్ధమైన జీవ ఉత్ప్రేరకాలైన ఘన, ద్రవ జీవామృతాలు, విత్తనశుద్ధి కోసం బీజాఅమృతం, అలాగే పురుగుల ఉధృతిని తగ్గించడం కోసం.. బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, దశపర్ని కషాయం, పంట పెరుగుదలకు చేప బెల్లం ద్రావణాలు, కోడిగ్రుడ్డు నిమ్మరసం ద్రావణాలు మొదలైన అమైనో యాసిడ్ లను పంటల సస్యరక్షణలో వాడుతున్నారు. దీంతో రైతులు అన్ని విధాలా లాభసాటిగా ముందుకు సాగుతున్నారు. వ్యవసాయంలో వ్యయాన్ని తగ్గిస్తూ తలసరి ఆదాయాన్ని అందుకుంటూ.. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

రైతులకు సూచనలు %-% అవగాహన

ఉద్యానవన శాఖ అధికారులు స్టాల్ ద్వారా రైతులకు సంబంధిత పంటల సాగు, వ్యాధులు, వాటికి ఉపయోగించే మందులు, సేంద్రీయ ఆవశ్యకతల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఉద్యానవన పంటల సాగుతో పాటు, మార్కెట్ డిమాండ్, రకాలు, పెట్టుబడి, లాభం వంటి అంశాలను కూడా చర్చించి పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు.

ఉద్యానవన పంటల ద్వారా రైతులకు ఆదాయవృద్ధి సాధ్యమని , ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సరైన దిశలో సాగు చేస్తే రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని అధికారులు నొక్కి చెబుతున్నారు.

ఖర్చులేకుండానే.. ఆరోగ్యకరమైన దిగుబడులు పొందుతున్నా...!

మాకున్న మూడు ఎకరాలు, మా అమ్మగారి రెండు ఎకరాలతో కలిపి మొత్తం ఐదున్నర ఎకరాల్లో.. సహజ పద్ధతిలో పలు రకాల ఉద్యాన, వ్యవసాయ పంటలు సాగు చేస్తున్నాను. వాటికి తోడు అంతర పంటలుగా మొత్తం 15 రకాల కూరగాయాల పంటలను సాగుచేస్తున్నాను. ఎలాంటి అదనపు ఖర్చులు, వ్యవసాయ కూలీలు లేకుండానే సాగుబడి చేస్తున్నాను. అంతా సహజ పద్ధతిలోనే సాగు విధానాన్ని అవలంబిస్తూ ఎలాంటి రసాయనాలు లేకుండా ఆరోగ్యకరమైన పంటల దిగుబడిని అందుకుంటున్నా. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఐసిఆర్ పి గా పని చేస్తూ మా గ్రామంలోని చాలామంది రైతులకి ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహాన్ని అందిస్తున్నాను. ఉద్యాన వ్యవసాయ పంటలతో పాటు పంటలు దిగుబడితో పాటు గేదలు, గొర్రెలు, కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆదాయంతో పాటు ఆర్థిక పరిపుష్టిని కూడా సొంతం చేసుకుంటున్నాను. నా ఇంటి అవసరాలతో పాటు పండిన దిగుబడిని కొంతమేర మార్కెట్లో కూడా విక్రయిస్తూ ఆదాయాన్ని పొందుతున్నాను. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ సహాయ సహకారాలతో వారు అందిస్తున్న సలహాలు సూచనలు పాటిస్తూ లాభదాయకమైన దిగుబడులను అందుకుంటున్నాను. మా కుటుంబం కూడా ఆర్థికంగా, ఆరోగ్యంగా సంతృప్తికరంగా ఉంది. ముగ్గురు పిల్లలను మంచి చదువులు చదివించుకుంటున్నాను. ఇటీవల ఫారిన్ బృందం కూడా మా గ్రామానికి వచ్చి నా పంటలను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ అధికారులు నాకు అందిస్తున్న సహాయ సహకారానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఏ మాత్రం ఖర్చు లేకుండా ఆరోగ్యకరమైన పంటలను పండిస్తూ లాభాలను గడిస్తున్నందుకు నాకు గర్వంగా ఉంది.


– మూలీ లక్ష్మీదేవి, మహిళా రైతు,

దుగ్గన్నపల్లె గ్రామం, వేముల మండలం.

జిల్లా లో ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (భారత శక్తి): పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల పురోగతిని ఆమె సమీక్షించారు.నిర్మల్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని అంగసౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు. రేపటి నుండి మొదటి విడత నామినేషన్లు ప్రారంభం కానుండగా, ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా జరిగేలా కఠినమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఎట్టి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకుని భద్రతా బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి రాజీ ఉండబోదని, ఉల్లంఘనలకు వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పోలింగ్ కోసం అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనరీతో సహా అన్ని పోలింగ్ సామాగ్రిని ఇప్పటికే సంబంధిత మండలాలకు పంపిణీ చేసినట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎఎస్పీలు అవినాష్ కుమార్, రాజీవ్ మీనా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుడిపాటి నర్సయ్యను సన్మానించిన కందుకూరి లక్ష్మయ్య

సూర్యాపేట (భారత్ శక్తి జిల్లా ప్రతినిధి) నవంబర్ 26:

ఇటీవల కాంగ్రెస్ పార్టీ సూర్యాపేటజిల్లా అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్యను, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్ కందుకూరి లక్ష్మయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత జాతి బిడ్డ గుడిపాటి నరసయ్య పార్టీ కి చేసిన సేవలను గుర్తించి సూర్యాపేట జిల్లా అధ్యక్ష బాధ్యతను అప్పగించినందుకు హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసిఅధ్యక్షుడు మహేష్ గౌడ్ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి తుంగతుర్తి శాసనలు సభ్యులు మందుల సామెల్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నరసయ్య ఇంకా భవిష్యత్తులో పార్టీలో ఎన్నో ఉన్నతమైన బాధ్యతలు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఈ కార్యక్రమంలో తుపాన్ యూనియన్ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు సోమవారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్

ఉమ్మడి వరంగల్(భారత శక్తి)నవంబర్26: ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టిడబ్ల్యూ జేయు) రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం హైదరాబాదులోని గిరిజన విద్యుత్ భవన్ లో కోర్ కమిటీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గుగులోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కోశాధికారి గా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు.

## ఆపదలో అండగా మైత్రి ఫౌండేషన్ - రక్తదానం చేసిన నవీన్ సాగర్

గుమ్మడిదల , భారతశక్తి ప్రతినిధి, నవంబర్ 26:



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాల్ కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ సభ్యులు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు. హైదరాబాద్ సూరారానికి చెందిన సీసాల సరస్వతి రక్తహీనత సమస్యతో మల్లారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమైంది అని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మైత్రి ఫౌండేషన్ సభ్యుడు నవీన్ సాగర్ హాస్పిటల్‌కు చేరుకుని రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.

## సంవిదాన్ దివస్‌పై...రాజ్యాంగ దినోత్సవం

### రాజ్యాంగం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది:బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి



కరీంనగర్, నవంబర్ 26(భారతశక్తి ప్రతినిధి):భారత రాజ్యాంగం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని , రాజ్యాంగ రూపశిల్పి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ లోని పార్లమెంట్ కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యత ను తెలియజేస్తుందన్నారు. రాజ్యాంగ జ్ఞాపకార్థం, దేశం యొక్క ప్రజా స్వామ్య విలువలు, న్యాయం ,సమానత్వం, స్వేచ్ఛను గుర్తు చేసుకోవడం తోపాటు రాజ్యాంగ రూపశిల్పుల సహకారాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం 1950 నవంబర్ 26 న అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రధానంగా రాజ్యాంగం కోసం చేసిన కృషికి నివాళులు అర్పించే రోజు అని చెప్పారు. రాజ్యాంగ రచనలో కీలక పాత్ర వహించిన భారతదేశపు మొట్టమొదటి న్యాయ మంత్రి గా స్మారక చిహ్నంగా అక్టోబర్ 11, 2015 సంవత్సరంలో ముంబైలో సమానత్వ విగ్రహానికి ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేస్తూ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సంవిధాన్ దివస్ రాజ్యాంగానికి అంగీకార దినంగా మాత్రమే కాకుండా ప్రతి భారతీయుడికి తమ హక్కులు, బాధ్యతలు , సమానత్వం గురించి తెలియజేసే అవకాశం కూడా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు కటకం శ్రవణ్ , నాయకులు కిరణ్ సింగ్ , అనిల్ , సంపత్ , ధీరజ్ రెడ్డి , భరత్ , కనుకయ్య , రామాంజనేయులు , విశ్వప్రసాద్ లతోపాటు దళిత మోర్చ నాయకులు జాడి బాల్ రెడ్డి , తాజా మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి , తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# గంటల పూలు... సీతాకోక చిలుకలు!

**చూడ్డానికి గంటల్లా... లాంతర్లలా కనిపించే ఫ్లవరింగ్ మేపల్ పూల మొక్క... పెంచుకునే ప్రదేశానికి కళ తెచ్చిపెడుతుంది. మరి దీన్ని మన ఇంటి ముందు నాటుకుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసా?**





ఫ్లవరింగ్ మేపల్ మొక్క శాస్త్రీయ నామం అబుటిలాన్ పిక్టమ్. ఇది మాల్వేసి (మాలో) కుటుంబానికి చెందినది. భారతదేశంతో సహా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో అలంకార మొక్కగా ప్రాచుర్యంలో ఉంది. దీన్నే ఇండియన్ మాలో, చైనీస్ లాంతర్ అనే పేర్లతోనూ పిలుస్తారు. 24 సెం.మీ.ల పొడవు, ఐదు రేకలతో పొడవైన కాండాలపై వేలాడుతూ కనిపిస్తాయి. ఇవి దక్షిణ భారతదేశంలో ఏడాది పొడవునా వికసిస్తాయి. పసుపు, ఎరుపు, కాషాయం, తెలుపు... వంటి రంగుల్లో కనువిందు చేస్తాయి. పైన ముదురు ఎరుపు గీతలు పెయింట్ లుక్‌ని తెస్తాయి.

**సంరక్షణ ఇలా...**

గుబురుగా పెరిగే ఈ పూల మొక్క చక్కగా ఎదగాలంటే రోజూ 68గంటల సూర్యరశ్మి అవసరం. అది నాటుకునే ప్రదేశంలో గాలి బాగా వీచేలా చూసుకోవాలి. పొడిగా ఉండే సారవంతమైన నేలల్లో నాటుకోవాలి. ఆ మట్టిలో కాస్త ఇసుక, కంపోస్ట్ కలిపితే ఆరోగ్యంగా ఎదుగుతుంది. కొత్త కొమ్మలను గిల్లితే... పూలు ఎక్కువగా వస్తాయి. ఎండిపోయిన, చనిపోయిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తొలగించండి. మొక్క ఎదిగేటప్పుడు తప్పనిసరిగా 20:20:20 నిష్పత్తిలో ఎన్‌పీకే సమగ్ర ఎరువుని అందిస్తే పూలు నిండుగా పూస్తాయి.

**వ్యాధుల్ని అరికట్టాలంటే...**

తేమ ఎక్కువైతే ఈ మొక్కకు వేరు తెగులు వస్తుంది. అందుకే, చుట్టూ ఉన్న మట్టి పొడిగా అయ్యాకే నీళ్లు పోయాలి. తెల్లదోమ, ఆకుతొలుచు పురుగులు దీనికి పడతాయి. వాటి నివారణకు బేకింగ్ సోడా, సబ్బుద్రావణాన్ని ఉపయోగించండి. ఈ మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువని... ప్రపంచ వ్యాప్తంగా ప్రాచీన వైద్య విధానాల్లో వాడుతుంటారు. పూలనూ తింటారు. సలాడ్లలో ఉపయోగిస్తారు. తేనె సమృద్ధిగా ఉండే ఈ పూలు హమ్మింగ్ బర్డ్‌లు, తేనెటీగలు, సీతాకోక చిలుకల్ని ఆకర్షిస్తాయి. తోట వైవిధ్యాన్ని మెరుగుపరుస్తాయి.



# పడకపోతే.. కలపకూడదట!

**మన నిత్య జీవితంలో పెరుగును చాలా వంటకాల్లో భాగం చేస్తుంటాం. అయితే కొన్ని పదార్థాలతో పెరుగును కలిపి తీసుకోవడం వల్ల కొంతమందికి పడకపోవచ్చని, అలాంటి సందర్భాలలో అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు.**

* చేపలు, పెరుగు.. ఈ రెండూ కలిపి తీసుకోకూడదన్న విషయం చాలామందికి తెలిసిందే! ఎందుకంటే ఈ రెండింటిలోనూ ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. తద్వారా అజీర్తి సమస్య తలెత్తుతుంది. అంతేకాదు.. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఇతర మాంసాహారంతోనూ దీన్ని కలపకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.
* మినప్పప్పుతో చేసిన పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకుంటే కొంతమందిలో విరేచనాలు, కడుపుబ్బరం.. వంటి సమస్యలొస్తాయట!
* నూనె పదార్థాలు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల కొంతమందిలో జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఈ కాంబినేషన్ కొందరిలో బద్ధకం, మగత వంటి వాటికి కారణమవుతుందట.
* పెరుగుతో తయారుచేసే రైతాలో ఉల్లిపాయలు వేయడం చాలామందికి అలవాటే! అయితే ఈ కాంబినేషన్ కూడా కొందరికి పడకపోవచ్చంటున్నారు నిపుణులు. ఈ రెండూ కలవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు, చర్మ అలర్జీలు వంటివి వచ్చే అవకాశాలున్నాయట!
* కాబట్టి ఆయా పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకున్నప్పుడు ఏదైనా అసౌకర్యం అనిపిస్తే.. అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదన్నది నిపుణుల సలహా.



# అబ్రకదబ్ర... అందాల బొమ్మ ప్రత్యక్షం!

ఇంట్లో అలంకరణ కోసం రకరకాల షోకేస్ బొమ్మల్ని తెచ్చుకుంటాం. కానీ కొన్నాళ్లకు వాటిని మార్చి కొత్తవి పెడుతుంటాం. అలా కాకుండా ఒకే డెకరేషన్ ఐటమ్- కోరుకున్న బొమ్మలా మారిపోతే భలే ఉంటుంది కదా. ఆ ముచ్చట తీరాలంటే త్రీడీ హోలోగ్రాఫిక్ ఫ్యాన్ పేరుతో వస్తున్న ఈ డెకరేషన్ ఐటమ్‌ని కొనండి. సన్నటి స్టాండుతో ఉండే ఈ పరికరం స్విచ్ ఆన్ చేయగానే అక్కడ అందమైన బొమ్మ ప్రత్యక్షం అవుతుంది. మాయ చేసినట్టుగా గాల్లో వెలుగులీనే ఆ చిత్రాన్ని చూసినవారెవరైనా ఒక్క క్షణం ఆశ్చర్యంతో కళ్లింతలు చేస్తారంటే నమ్మండి. అక్కడ ఏమీ లేకపోయినా కలర్‌ఫుల్ త్రీడీ దృశ్యాన్ని చూపించడమే ఈ పరికరం గొప్పతనం. ఎల్ఈడీ లైట్లతో ఉండే దీంట్లోని సన్నటి రెక్కలు చాలా వేగంగా గిరగిరా తిరగడం వల్లే త్రీడీ బొమ్మ మన ముందు కనిపిస్తుంది. లైట్లూ, ఫ్యాన్ వేగమే ఆ ఇల్యుజన్‌కి కారణం. ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా దీన్ని ఆపరేట్ చేస్తూ నచ్చిన బొమ్మనూ, వీడియోనూ అందులో చూపించొచ్చు. అలంకరణలతో అతిథుల్ని అవాక్కయ్యేలా చేయాలనుకునేవాళ్లు ఈ హోలోగ్రామ్ ఫ్యాన్‌ని కొనుక్కోవచ్చు. దీంట్లో బొమ్మను బట్టి రకరకాల సైజులవీ అందుబాటులో ఉన్నాయి. చాలా సంస్థలు వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి వీటిని డిస్‌ప్లే వేదికల్లా ఉపయోగిస్తున్నాయి. అంతేకాదు, కొంతమంది పెళ్లి వేడుకల్లో వధూవరుల వీడియోల్నీ ఈ సరికొత్త సాంకేతికత ద్వారా ప్రదర్శిస్తున్నారు.









# సినిమా

## ఖర్చుల కోసమా?



రామ్‌చరణ్, జాన్వీకపూర్ తాజాగా జంటగా నటిస్తున్న స్పోర్ట్స్ డ్రామా పెద్ది. బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది మార్చి 27న వరల్డ్‌వైడ్ గ్రాండ్ రిలీజ్ కానున్న ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో జాన్వీ అచ్చియమ్మ పాత్రలో కనిపించనుంది. అయితే కొన్ని సన్నివేశాల్లో ఆమెకు డూప్‌గా నటి బాంధవి శ్రీధర్ నటిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మసూద సినిమాలో దెయ్యం పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి జాన్వీ స్థానంలో కొన్ని షాట్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఇద్దరి హైట్ సమానంగా ఉండటం, లుక్స్ కూడా దగ్గరంగా ఉండటంతో టీమ్ ఆమెను డూప్‌గా సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. బ్యాక్ షాట్స్, వైడ్ షాట్స్‌లో బాంధవిని ఉపయోగించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల టాక్. ప్రొడక్షన్ ఖర్చులు తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని భావిస్తున్నారు. దీనిపై మూవీ టీమ్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

## లైఫ్‌లో ప్రతిదీ పజిల్



మళయాల కుట్టి మాళవిక మోహనన్ తెలుగులో ట్రెండింగ్ లో ఉన్న హీరోయిన్ అనే చెప్పాలి.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన నటిస్తోందీ ముద్దుగుమ్మ. ఇందులో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతికి వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే హైప్ క్రియేట్ అయ్యింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిందీ అమ్మడు. ''నేను ప్రభాస్, కార్తి వంటి స్టార్స్‌తో సినిమాలు చేస్తున్నా. అందులో తెలుగు సూపర్ స్టార్ ప్రభాస్‌తో 'ది రాజాసాబ్' మూవీ చేశా. ఈ సినిమా కోసం చాలా ఎక్జైటెడ్‌గా ఉన్నాను. ఎందుకంటే ఇందులో నా పాత్ర చాలా బాగుంటది. స్టార్ హీరో సినిమాల్లో హీరోయిన్లకు చాలా ప్రాధాన్యత తక్కువ. ఇక ఐదారు సీన్స్, ఒక పాట మాత్రమే ఉంటుంది. ఒకవేళ రెండు పాటలు ఉంటే మాత్రం ఎంతో అదృష్టం ఉంటే కానీ అలా జరగదు. 'రాజాసాబ్' కూడా నాకు ఐదారు సీన్స్, ఓ పాట ఉంటుందని అనుకున్నా. కానీ ఇందులో నాకు గొప్ప పాత్ర దొరికింది. సినిమా అంటే ప్రతి ఒక్కరికి ఒక పజిల్‌లాంటింది. మనకు పెద్ద బడ్జెట్, స్టార్ హీరో, డైరెక్టర్ చిత్రాల్లో చాన్స్ దొరకాలంటే చాలా కష్టపడాలి. ప్రతిదీ మన జీవితంలో ఒక పజిల్ లాంటిదే'' అంటోందీ అమ్మడు.

## లవ్ లెటర్ గోల!



సినిమాలు, సీరియల్స్ , టీవీ షోల్లో చాలాకాలంగా నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న సీనియర్ నటుడు శివాజీ రాజా తాజాగా రాజు వెడ్స్ రాంబాయి మూవీలో హీరో తండ్రి పాత్రలో నటించి ఆకట్టుకున్నాడు. ఇక ఆయనకు భార్య పాత్రలో ఒకప్పటి యాంకర్ అనిత చౌదరి నటించింది. ఇద్దరూ కలిసి గతంలోనూ అనేక సినిమాల్లో నటించారు. తాజాగా నిర్వహించిన మూవీ సక్సెస్ మీట్‌లో శివాజీ రాజా పాత జ్ఞాపకాలను గుర్తు చేసి అక్కడి వారినందరినీ నవ్వించాడు. మురారి సినిమా షూటింగ్ సమయంలో దర్శకుడు కృష్ణవంశీ సరదాగా ఖాళీగా కూర్చోకుండా అనితకు లవ్ లెటర్ రాయమని చెప్పాడట. సరేనని గోదావరి జిల్లా యాసలో రాశాడట. అయితే ఆ లెటర్ ఊహించని ట్విస్ట్ ఇచ్చిందని చెప్పాడు. ఆ లెటర్‌ను అనిత ఒక్కరే చదుతుందని భావిస్తే.. యూనిట్ మొత్తానికి వినిపించిందట. కొన్ని రోజుల తర్వాత తనకు యాక్సిడెంట్ అయి దవాఖానలో ఉండగా ఆ లెటర్‌ను తన భార్యకు కూడా చూపించిందట.

## బాలకృష్ణ- గోపీచంద్‌ల సినిమా ప్రారంభోత్సవం

**'వీర సింహారెడ్డి'తో హిట్ కాంబినేషన్‌గా నిలిచారు బాలకృష్ణ - దర్శకుడు గోపీచంద్ మలినేని . ఈ ఇద్దరి కాంబోలో కొత్త సినిమా #NBK 111 (వర్కింగ్ టైటిల్) బుధవారం ఉదయం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. రామానాయుడు స్టూడియోలో నిర్వహించిన ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.**









## 'ఎల్లమ్మ'లో నటిస్తున్నారా?

### క్లారిటీ ఇచ్చిన కీర్తి సురేశ్

హైదరాబాద్: 'రివాల్వర్ రీటా'గా మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు కీర్తి సురేశ్. ఈ సినిమా శుక్రవారం (నవంబరు 28) విడుదల కానున్న సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. 'ఓ నటిగా ఎన్నో దశలు దాటుకుంటూ వచ్చారు. ఆ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటే ఏమనిపిస్తోంది?' అని ఓ విలేకరి అడగ్గా ఆమె స్పందించారు. ''ఎప్పుడూ విభిన్న పాత్రలకే నా ఓటు. నా కెరీర్‌లో నేనెన్నో ప్రయోగాలు చేశా. ఇలా ఇన్నేళ్లలో ఎంత చేసినా.. నట ప్రయాణం ఇప్పుడే మొదలైనట్టు అనిపిస్తోంది. నేర్చుకోవాల్సింది చాలా ఉంది. నన్ను నేను ఇంకా నిరూపించుకోవాలి. ఇప్పటి వరకూ సాగిన జర్నీపై ఆనందంగా ఉన్నా'' అని పేర్కొన్నారు. 'ఎల్లమ్మ'లో నటిస్తున్నారా? అని ప్రశ్నించగా నటించట్లేదని స్పష్టం చేశారు.

**46 అవార్డులు గెలిచిన సినిమా.. 'ఈటీవీ విన్'లో**

'బలగం'తో విజయాన్ని అందుకున్న వేణు యెల్దండి తెరకెక్కించనున్న తదుపరి చిత్రమే 'ఎల్లమ్మ'. ఇందులో కీర్తి సురేశ్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు కొన్ని రోజుల క్రితం ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు, ఈ మూవీలో హీరోగా ఇప్పటికే పలువురి పేర్లు వినిపించాయి. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారంటూ రూమర్స్ వచ్చాయి. ఎవరు సెలెక్ట్ అయ్యారన్న దానిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## 'రామాయణ'.. ఆ విషయాన్ని అంగీకరించడానికే రెండేళ్లు పట్టింది

**: దర్శకుడు నితేశ్ తివారీ**



రణ్‌బీర్ కపూర్ రాముడిగా.. యశ్ రావణుడిగా.. సాయిపల్లవి సీతగా నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న సినిమా 'రామాయణ'. భారీ తారాగణంతో నిర్మిస్తున్న ఈ చిత్రం భారతీయ సినీ పరిశ్రమలోనే టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. విజువల్ వండర్‌గా దీన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. ''రామాయణ'లో వీఎఫ్‌ఎక్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచం మొత్తానికి ఇది ప్రామాణికంగా మారుతుంది. ఐదేళ్ల నుంచి దీనికోసం వర్క్ చేస్తున్నాం. కొన్ని కథలు ఎన్నిసార్లు చెప్పినా కొత్తగానే ఉంటాయి. అలాంటి వాటిల్లో రామాయణం ముందు వరుసలో ఉంటుంది. ప్రపంచంలోనే గొప్ప వీఎఫ్ఎక్స్ స్టూడియోల్లో ఒకటైన 'ప్రైమ్ ఫోకస్'తో కలిసి వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నేను ఇంత పెద్ద సినిమా చేస్తున్నానని అంగీకరించడానికి రెండు సంవత్సరాల సమయం పట్టింది. ఈరోజు నేను ఎంతో ధైర్యంగా, ధీమాగా ఉన్నాను. వచ్చే ఏడాది ఈ సమయానికి రామాయణ మొదటి భాగం ప్రేక్షకుల ముందుకువస్తుంది. ఆ విషయం తలచుకుంటే కొంచెం భయంగా ఉంది'' అని నితేశ్ అన్నారు.

## ఆన్‌లైన్ వేధింపులపై పోరాటం.. ఐరాసతో సమంత భాగస్వామ్యం

నేటి డిజిటల్ యుగంలో మహిళలపై పెరుగుతోన్న ఆన్‌లైన్ వేధింపులకు వ్యతిరేకంగా సమంత పోరాడటానికి సిద్ధమయ్యారు. ఇందుకోసమే ఐక్యరాజ్యసమితితో కలిసి పనిచేయనున్నారు. మహిళల గౌరవాన్ని కాపాడటం అందరి బాధ్యత అంటూ యూఎన్ విమెన్ ఇండియా నిర్వహించే కార్యక్రమంలో తన స్వరాన్ని వినిపించనున్నారు. ఆన్‌లైన్ వేధింపులను అంతం చేయడమే లక్ష్యంగా పని చేయనున్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో తాను కూడా భాగమైనట్లు సమంత తెలిపారు. ఇన్‌స్టాలో 37 మిలియన్ల మంది ఫాలోవర్స్ కలిగిన సమంత ఆన్‌లైన్ వేధింపుల విషయంలో తన అనుభవాలను పంచుకున్నారు. ''సోషల్ మీడియాలో కామెంట్స్, ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫొటోలు ఇలా ఎన్నో రకాలుగా మహిళలు వేధింపులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగిన ఈ హింస ఇప్పుడు స్క్రీన్‌ల పైకి వచ్చింది. ఇది మానసికంగా మనిషిని కుంగదీస్తుంది. నలుగురిలో తమ గొంతు వినిపించడానికి కూడా భయపడేలా చేస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి అభద్రతాభావాన్ని కలిగిస్తుంది. నేను ఎన్నోసార్లు ఈ పరిస్థితిని అనుభవించాను. ఇలాంటి వాటిపై మహిళల్లో అవగాహన పెరగాలి. ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యమదే'' అని సమంత తెలిపారు.



## సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని
# శివశక్తి ధామ్ లో విశిష్ట పూజలు..

మార్గశిర మాసం ప్రారంభమైంది. ఈ మార్గశిర మాసంలో శుక్ల పక్ష షష్టి రోజున సుబ్రహ్మణ్య షష్ఠిని జరుపుకుంటారు. ఈ సుబ్రహ్మణ్య షష్టిని స్కంద షష్ఠి అని కూడా అంటారు. ఈ రోజున భక్తి శ్రద్ధలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని, ఆపదలు తొలగిపోతాయని నమ్మకం. ముఖ్యంగా సంతానం కోరుకునే వాళ్లు ఈ రోజున సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధిస్తారు. ఈ రోజున సుబ్రహ్మణ్య స్వామికి చేసే పూజలు, పరిహారాలు కాలసర్ప దోష నివారణ, వివాహం ఆలస్యమవడం, సంతాన సమస్యలు తీరుస్తాయని నమ్మకం. ముఖ్యంగా ఈ రోజున ఒక చేతిలో మహాశక్తి అయుదాన్ని, మరొక చేతిలో

* స్వామివారి సేవలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తాదులు..
* ప్రత్యేక పూజలు, అభిషేకాలతో అలరారిన దేవాలయ వాతావరణం..
* మహిమాన్వితమైన ఈ రోజు యొక్క విశేషాలు తెలియజేసిన ఆలయ నిర్వాహకులు, అర్చక స్వాములు..

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి) : నాగోల్ ప్రాంతానికి అతి సమీపంలో తట్టి అన్నారం గ్రామంలో మహా మహిమాన్విత క్షేత్రం శివశక్తి ధామ్ లో బుధవారం రోజున సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఎక్కడా లేని విధంగా ఇక్కడ సుబ్రహ్మణ్య స్వరూపం ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుంది.. భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారమై వరాలిస్తున్న స్వామి ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామి.. ఈ క్షేత్ర విశేషాలను ఆలయ చైర్మన్ కే. మహేందర్ తెలియపరుస్తూ.. ఎంతోమందికి ఇక్కడ మొక్కుకుంటే పెళ్లిళ్లు జరిగాయని, సంతానము కలిగిందని తెలిపారు.. అదే విధంగా రాహు కేతు కుజ దోషాలు ఉన్నవారు ఇక్కడ స్వామివారికి పూజ చేస్తే వెంటనే ఫలితాలు ఉంటాయని.. ఇక్కడి స్వామి వారు పిలిస్తే పలికే దైవం అని తెలియజేశారు.. తదుపరి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కృష్ణమోహన శర్మ మాట్లాడుతూ.. ఇక్కడ సుబ్రమణ్య క్షేత్రంతో పాటు మహాగణపతి, అయ్యప్ప స్వామి, కాలభైరవ, అష్టాదశ శక్తిపీఠ సహిత లలిత భువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆరాధన ప్రతినిత్యం జరుగుతూ ఉంటుంది.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఈ క్షేత్రం ప్రజలను ఆకర్షించడం.. దర్శించిన ప్రజలకు వరాలు కురిపించడంలో.. స్వామివారు పిలిస్తే పలికే దైవంగా కొలువై ఉన్నారు.. ఇక్కడ స్వామి వారికి, అమ్మ వాళ్లకు విశేషమైన పూజలు ఉంటాయి.. ఒకసారి దర్శించి స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని, హైదరాబాద్ నగర ప్రజలను కోరారు...



## బంగారు మైసమ్మ దేవాలయంలో ఘనంగా సుబ్రహ్మణ్యా స్వామి షష్ఠి

ఎల్బీనగర్, నవంబర్ 26 (భారత శక్తి): సరూర్నగర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ్ దేవస్థానంలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా భక్తిశ్రద్ధలతో "పాలకోవడి"ని చేత పట్టుకుని సరూర్నగర్ పురవీధుల గుండా వేలాదిమంది భక్తులు భజనలతో భారీ ఊరేగింపు నిర్వహించి దేవాలయం వద్దకు చేరుకొని సుబ్రహ్మణ్యస్వామి వార్లకు అభిషేకములు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్ (బాలన్న). ఆకుల అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో 2 వేల మందికి పైగా దేవాలయ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ యొక్క వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్ గడ్డి అన్నారం డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ జక్కుల శ్రీశైలం యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేలాది మంది పాల్గొన్న వేడుకలకు సరూర్నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి శిరీష. ఏఎస్ఐ ప్రభాకర్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాలనీలో అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటాం..

* హెచ్చరించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..

ఎల్బీనగర్, నవంబర్ 26 (భారతశక్తి) : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనిలో నిన్న ఉదయం తెల్లవారుజామున ఒక అపరిచిత మద్యం మత్తులో ఉన్న వ్యక్తి స్థానిక యువకుడు శివపై దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. గాయపడిన శివను వెంటనే సన్‌రైజ్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాస్పిటల్‌ను సందర్శించి శివను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం మత్తులో దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని




పోలీసులకు సూచించాం అని, ప్రజల భద్రత అత్యంత ముఖ్యమైనది కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తాం అని వారు తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,
# 17 శాతానికి తగ్గించారు: కేటీఆర్

* రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్
* కులగణన ఆదర్శమని రాహుల్ గాంధీ చెప్పారు కానీ ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని వ్యాఖ్య
* హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆరోపణ



హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ ఈరోజు వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు. వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.



## నాగోల్ కార్పొరేటర్ ను కలిసిన రాక్ టౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు..

* అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై వినతి..

ఎల్బీనగర్, నవంబర్ 26 (భారత శక్తి) : రాక్ టౌన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన కార్యవర్గ సభ్యులు నాగోల్ కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్ ను కలిసి రాక్ టౌన్ కాలనీ లో మిగిలిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని కోరడమైనది. దానికి కార్పొరేటర్ ముందుగా కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అసోసియేషన్ వారు చెప్పిన అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలకు సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా వాటిని పరిస్కారిస్తా అని తెలియజేసారు. ఈయొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు మణిపాల్ రెడ్డి, సెక్రటరీ జైపాల్ రెడ్డి, అధ్యక్షులు రాంరెడ్డి, మాధవ రెడ్డి, సంపత్ కుమార్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి
# ప్రధాని మోదీని ఆహ్వానించాలి: సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి) : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీని ఆహ్వానించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఆహ్వానితులకు ఎక్కడా లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పెట్టుబడులకు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.



సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో ప్రణాళిక ప్రకారం వ్యవహరించాలని సీఎం చెప్పారు. ఇప్పటి వరకు 2,600 మందిని ఆహ్వానించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర విభాగాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమ్మిట్‌లో స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఒక్కో ఈవెంట్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారికి బాధ్యత అప్పగించాలని సీఎం సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రజాభవన్‌లో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి నిశ్చితార్థం



హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి) : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్యసాక్షి నిశ్చితార్థ వేడుక ప్రజాభవన్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి కాబోయే దంపతులను ఆశీర్వదించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, అధికారులు వేడుకకు హాజరయ్యారు.

# పండగ ప్రయాణం భారం.. హైదరాబాద్-విశాఖ బస్సు టికెట్ రూ.7000

హైదరాబాద్, నవంబర్ 26(భారత శక్తి): సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారికి ప్రైవేట్ ట్రావెల్స్ చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో టికెట్లు ఇప్పటికే పూర్తిగా నిండిపోవడంతో ప్రైవేటు ఆపరేటర్లు ఇదే అదునుగా ఛార్జీలను భారీగా పెంచేశారు. కొన్ని మార్గాల్లో విమాన టికెట్ ధరలను మించి బస్సు చార్జీలు ఉండటం ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. సంక్రాంతి పండగ జనవరి 13, 14 తేదీల్లో రానుండగా దానికి ముందు వారాంతం కలిసి రావడంతో జనవరి 9, 10 తేదీల్లో ప్రయాణాలకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడింది. ఈ అవకాశాన్ని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం వెళ్లే బస్సుల టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో టికెట్ ధర సుమారు రూ.1,880 ఉండగా, ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో ఇదే ధర రూ.5,000 నుంచి రూ.6,999 వరకు పలుకుతోంది. ఆశ్చర్యకరంగా ఇదే మార్గంలో జనవరి 9న విమాన టికెట్ ధర సుమారు రూ.6,500 మాత్రమే ఉండటం గమనార్హం. అంటే బస్సు ప్రయాణం విమానం కంటే ఖరీదుగా మారింది. ఈ లెక్కన ఐదుగురు సభ్యులున్న ఒక కుటుంబం ప్రైవేట్ బస్సులో విశాఖపట్నం వెళ్లాలంటే కేవలం టికెట్లకే రూ.30,000 నుంచి రూ.35,000 వరకు ఖర్చు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ ఆపరేటర్లను ఆశ్రయించక తప్పడం లేదు. ఈ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రేపటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు..

హైదరాబాద్, నవంబర్ 26(భారత శక్తి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం...

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవం రోజున ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడం తన అదృష్టమని నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై తాను వేసిన కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. గోపీనాథ్ జీవించి ఉన్నా, లేకపోయినా నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగి ఉండేదని, కేసు కోర్టులో విచారణ దశలో ఉండగానే ఆయన మరణించారని పేర్కొన్నారు. ఉప ఎన్నికలో తమకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం పార్టీకి నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మొరాయించిన గూగుల్ మీట్..
### వేలాది యూజర్లకు అవస్థలు

ఢిల్లీ, నవంబర్ 26(భారత శక్తి): ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## యూపీఎస్సీకి 100 ఏళ్లు...
## ఢిల్లీలో ఘనంగా ప్రారంభమైన శతవార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి): దేశంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు అత్యున్నత ప్రామాణికంగా నిలిచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో శతవార్షికోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ప్రారంభోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కీలక సదస్సులో యూపీఎస్సీ ప్రస్తుత ఛైర్మన్, సభ్యులతో పాటు అన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులు, మాజీ ఉన్నతాధికారులు, నిపుణులు పాల్గొంటున్నారు. ఈ వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా, దేశవ్యాప్తంగా నియామక ప్రక్రియలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ముఖ్యంగా, పబ్లిక్ సర్వీస్ కమిషన్లను సామాన్యులకు మరింత చేరువ చేసేలా సరళమైన, పారదర్శకమైన, జవాబుదారీతనం గల విధానాలను రూపొందించడంపై ఈ సమావేశాల్లో లోతుగా చర్చిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పరీక్షా విధానాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఆధునిక సాంకేతిక సవాళ్లపైనా ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలను నియామక ప్రక్రియలో ఎలా వినియోగించుకోవాలి, ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలనే విషయాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. సుపరిపాలన, నైతిక విలువలతో కూడిన సర్వీసుల లక్ష్యంగా ఈ సదస్సు ముందుకు సాగుతోంది.

## వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ వేడుక..
## రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టిన ట్రంప్

అమెరికా, నవంబర్ 26: అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో థ్యాంక్స్‌గివింగ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఏటా కొనసాగే సంప్రదాయంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష ప్రసాదించారు. నార్త్ కరోలినాకు చెందిన వాడిల్, గోబుల్ అనే పేర్లున్న ఈ రెండు టర్కీలకు ఆయన అభయమిచ్చారు. అధ్యక్ష భవనంలోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రంప్ తన అర్ధాంగి మెలానియాతో కలిసి హాజరయ్యారు. 'ది నేషనల్ థ్యాంక్స్‌గివింగ్ టర్కీ' పేరుతో నిర్వహించిన ఈ వేడుకకు వాడిల్, గోబుల్ ప్రత్యేక అతిథులుగా రావాల్సి ఉంది. అయితే, కార్యక్రమంలో వాడిల్ మాత్రమే ప్రత్యక్షంగా పాల్గొంది. అయినప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ ఈ రెండు టర్కీలకూ క్షమాభిక్ష మంజూరు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. అమెరికాలో థ్యాంక్స్‌గివింగ్ సందర్భంగా అధ్యక్షులు టర్కీలకు క్షమాభిక్ష పెట్టడం చాలా ఏళ్లుగా ఒక ఆనవాయతీగా వస్తోంది. ఈ క్షమాభిక్షతో ఈ రెండు కోళ్లను వధించకుండా వాటిని సంరక్షిస్తారు. అబ్రహం లింకన్ కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని 1963లో జాన్ ఎఫ్ కెన్నడీ అధికారికంగా ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రశాంతంగా జరిగే ఈ వేడుకను ట్రంప్ తన రాజకీయ ప్రసంగానికి వేదికగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా ట్రంప్ డెమొక్రాట్లను, నేరాలను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇల్లినాయిస్ గవర్నర్ జేబీ ప్రిట్జ్‌కర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, చికాగోలో నేరాలను అరికట్టడానికి తనకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. గత ఏడాది అధ్యక్ష హోదాలో జో బైడెన్ టర్కీకి క్షమాభిక్ష పెట్టింది స్వయంగా కాదని, ఆటోపెన్ (యంత్రం) ద్వారా సంతకం చేశారని, కాబట్టి ఆ క్షమాభిక్ష చెల్లదని ఒక కుట్ర సిద్ధాంతాన్ని లేవనెత్తారు. టర్కీలకు డెమొక్రాటిక్ నేతలు చక్ షూమర్, నాన్సీ పెలోసీ పేర్లు పెట్టాలనుకున్నానని, కానీ ఒకవేళ అలా పెడితే "వారిద్దరినీ నేను ఎప్పటికీ క్షమించలేను" కాబట్టి విరమించుకున్నానని వ్యంగ్యంగా అన్నారు. అనంతరం ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "గుడ్ల ధరలు మార్చి నుంచి 86 శాతం తగ్గాయి. గ్యాసోలిన్ ధర త్వరలో గ్యాలన్‌కు 2 డాలర్లకు చేరువవుతుంది" అని ప్రకటించారు. అయితే, గుడ్ల ధరలు రికార్డు స్థాయి నుంచి తగ్గినా, ఇతర నిత్యావసరాల ధరలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం గ్యాసోలిన్ సగటు ధర 3.10 డాలర్లుగా ఉంది.

## తెలంగాణకు కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి): రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## టెర్రర్ కేసు దోషితో తల్లి పెళ్లి.. తనయుడిని ఉగ్రవాదిగా మార్చేందుకు యత్నం

కేరళ, నవంబర్ 26 (భారత శక్తి): కేరళలో 16 ఏళ్ల బాలుడిని ఐసిస్ ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు కన్నతల్లే కుట్ర పన్నిన ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారించిన ఓ టెర్రర్ కేసులో దోషిగా తేలిన వ్యక్తితో కలిసి ఆమె ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే, బాలుడి తల్లి ఫిదా మహమ్మద్ అలీ, ఐసిస్ కుట్ర కేసులో దోషి అయిన సిద్ధిక్‌ను వివాహం చేసుకుంది. సిద్ధిక్‌కు అప్పటికే భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాలుడిలో ఉగ్రవాద భావజాలాన్ని నింపేందుకు (రాడికలైజేషన్) తొలుత లండన్ తీసుకెళ్లారు. అయితే, బాలుడు వారి భావజాలాన్ని వ్యతిరేకించడంతో తిరిగి భారత్‌కు పంపించేశారు. అనంతరం సిద్ధిక్ ఆ బాలుడిని తిరువనంతపురంలోని అల్మియా అకాడమీ అనే మదరసాలో చేర్పించినట్టు అక్కడి ఉపాధ్యాయుడు ఉస్తాద్ అహ్మద్ తెలిపారు. ప్రస్తుతం యూకేలో ఉంటున్న సిద్ధిక్ సోదరుడు అన్వర్‌కు కూడా తీవ్రవాద భావజాలం ఉందని, అతడు ఐసిస్ హత్యల వీడియోలు చూపించి తనను ఇబ్బంది పెట్టాడని బాలుడు తమతో చెప్పినట్టు ఉపాధ్యాయుడు వివరించారు. బాలుడి బంధువు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై కేరళ డీజీపీ రవదా ఆజాద్ చంద్రశేఖర్ స్పందిస్తూ.. బాలుడిని ఐసిస్ వైపు ఆకర్షించే ప్రయత్నం జరిగిందని, అతను నిరాకరించడంతో వెనక్కి పంపారని తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు అందగానే యూఏపీఏ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. సోదాల్లో లభించిన కొన్ని డిజిటల్ ఆధారాలను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపినట్టు వెల్లడించారు. ఈ కుట్ర వెనుక రాష్ట్రంలో స్లీపర్ సెల్స్ రూపంలో పెద్ద నెట్‌వర్క్ ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.

## రాజకీయ పార్టీ ఏర్పాటుపై స్పందించిన కవిత

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి): రాజకీయ పార్టీ ఏర్పాటుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, అయితే మహిళల నుంచి పార్టీ పెట్టాలనే డిమాండ్ ఎక్కువగా వస్తోందని ఆమె అన్నారు. పార్టీ అనేది ఎప్పుడైనా పెట్టవచ్చు కానీ, ప్రజల సమస్యలు తీర్చేలా ఏ పార్టీ అయినా ఉండాలని వ్యాఖ్యానించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి నివేదిక ఇంత తప్పులతడకగా ఉంటే బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ గురించి తాను మాట్లాడనని, తాను మాట్లాడితే వారు బద్నాం చేస్తారని విమర్శించారు. జాగృతి నుంచి మాత్రం తాము ఒక నిర్ణయానికి వచ్చామని, అత్యధిక గ్రామాల్లో బీసీలు నామినేషన్లు దాఖలు చేసేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో బీసీ అభ్యర్థులు గెలిచేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. బీసీ జేఏసీ, బీసీ హక్కుల కోసం పోరాడేవారి కార్యక్రమాల్లో తాము పాల్గొంటామని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ గద్దెలు ఉన్నంత కాలం బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు, పార్టీలు మేల్కొనాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గడానికి మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కారణమని ఆమె ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## రాజధానిలో వెంకన్న ఆలయ విస్తరణ...
## రేపు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా భూమిపూజ

అమరావతి, నవంబర్ 26 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆధ్యాత్మిక శోభను ఇనుమడింపజేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (నవంబరు 27) ఉదయం 10:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.260 కోట్ల భారీ వ్యయంతో రెండు దశల్లో చేపట్టనున్న ఈ పనులకు ఆయన చేతుల మీదుగా భూమిపూజ జరగనుంది. ఈ కార్యక్రమంతో రాజధానిలో మరో ప్రతిష్ఠాత్మక నిర్మాణానికి అధికారికంగా శ్రీకారం చుట్టినట్లవుతుంది. విస్తరణ ప్రణాళిక ప్రకారం, మొదటి దశ పనులను రూ.140 కోట్లతో చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ పటిష్టమైన ప్రాకారాన్ని నిర్మించనున్నారు. దీంతో పాటు ఏడంతస్తుల మహా రాజగోపురం, భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం వంటివి నిర్మిస్తారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక ఆలయం, పవిత్ర పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ పనులను కూడా మొదటి దశలోనే పూర్తి చేస్తారు. వీటన్నింటి నిర్మాణానికి రూ.48 కోట్లు కేటాయించారు. ఇక రెండో దశ పనులను రూ.120 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఇందులో తిరుమల తరహాలో ఆలయ మాడ వీధులు, ఆలయానికి చేరుకునే అప్రోచ్ రోడ్లు, భక్తుల కోసం భారీ అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులు బస చేసేందుకు విశ్రాంతి భవనం నిర్మిస్తారు. వీటితో పాటు అర్చకులు, ఆలయ సిబ్బంది నివాసం కోసం క్వార్టర్లు, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కల్పించనున్నారు. ఇప్పటికే మొదటి విడత ఆలయ నిర్మాణం పూర్తికాగా, రేపటి శంకుస్థాపనతో రెండు, మూడో విడత పనులు ప్రారంభం కానున్నాయి. నాలుగో విడత పనులకు కూడా త్వరలోనే టెండర్లు పిలవనున్నారు.

### గత ప్రభుత్వ హయాంలో నిలిచిన పనులు

రాజధాని అమరావతిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, తిరుమల శ్రీవారి ఆలయానికి ప్రతిరూపంగా కృష్ణా నది తీరాన 25.417 ఎకరాల్లో వెంకన్న ఆలయాన్ని నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులు ముందుకుసాగలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, ఆగిపోయిన ఈ పనులకు మళ్లీ జీవం పోసి, వేగంగా పూర్తిచేయాలని నిర్ణయించింది.

# రంగారెడ్డి జిల్లాలో దర్జాగా కబ్జాలు..

* రంగారెడ్డి జిల్లాలో దర్జాగా కబ్జాలు..
* రాజకీయ నాయకుల అనుచరులు చేస్తున్న దుర్మార్గం..
* చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాలువలు ఏవైనా వీరి కళ్ళల్లో పడితే అంతే సంగతులు..
* చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నవైనం..
* హైడ్రా కమిషనర్ కి ఆధారాలతో ఫిర్యాదుచేసిన జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండురంగా రెడ్డి..



హైదరాబాద్, నవంబర్ 25 (భారత శక్తి) : రంగారెడ్డి జిల్లాలో యథేచ్చగా రాజకీయ నాయకుల అనుచరగణం దర్జాగా చెరువులు, కుంటలు, ఇరిగేషన్ కాల్వలు కబ్జాలు చేస్తున్నారు.. కబ్జాల పర్వం కొనసాగుతూ ఉన్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఈ నెల 20, 21 వ తేదీల్లో కొనసాగిన తెలంగాణ జనం బాటలో పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి వ్యవస్థాపుకురాలు కల్వకుంట్ల కవితక్క దృష్టికి స్థానికులు, బాధితులు తీసుకుని వచ్చారు.. ఓవైపు జిల్లాలో చెరువులు, కుంటల ఆక్రమణ, కాల్వల కబ్జాలపై హైడ్రా దూకుడు పెంచినప్పటికీ అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగటంలేదు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా ఔటర్‌రింగ్ రోడ్డుకు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లో చెరువులు, కుంటల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.. రాజకీయ నాయకులు, రియల్ఎస్టేట్ వ్యాపారులు ఇరిగేషన్ అదికారుల సహాయసహకారాలతో పాత తేదీల్లో ఎన్ఓసీలు తీసుకుని ఎఫ్‌టీఎల్ లోపల కూడా మట్టిపోసి చెరువులను పూడ్చివేసి ఇండ్ల నిర్మాణానికి విక్రయిస్తున్నారు. దీంతో జిల్లాలోని విలువైన చెరువు, కుంటల భూములు అక్రమార్కులు వశపరుచుకుని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని హైడ్రా కమీషనర్ ఎ.వి రంగనాథ్ ని కలసి జాగృతి అధ్యక్షులురాలు కల్వ కుంట్ల కవితక్క పిర్యదులను పూర్తి వివరాలతో కార్యాలయంలో వారికి ఆయన ఆద్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శ్రీనివస్, సి,ఎచ్ విష్ణుమూర్తి, బాబూరావు తదితర జాగృతి నాయకులు హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి అందజేయడం జరిగింది.




## రాచకొండలో సంవిధాన దినోత్సవం..

* భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రతిజ్ఞ..
* సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం..

హైదరాబాద్, నవంబర్ 25 (భారత శక్తి) : బుధవారం రోజు రాచకొండ కమిషనరేట్, నెరేడ్ మెట్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని.. రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగంలోని ప్రవేశికని చదివి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సిపి ప్రతిజ్ఞలో తెలిపారు. మన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని ఆయన తెలిపాడు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని యథావిధిగా జరుపుకుంటారు. రాజ్యాంగం యొక్క ప్రవేశికను చదవడం అనేది దాని భావజాలాన్ని నిలబెట్టడానికి మన నిబద్ధతను పునరుద్ఘాటించడానికి వేడుకలలో ఒక ముఖ్యమైన భాగం. ఈ కార్యక్రమంలో ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగియుండాలి

* భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా...
* కిక్కర గోపీ శంకర్ యాదవ్
* రాష్ట్ర అధ్యక్షులు సురక్ష సేవా సంఘం తెలంగాణ



ఎల్బీనగర్, నవంబర్ 26 (భారత శక్తి): రాజ్యాంగం ద్వారానే ప్రజలందరికీ సమ న్యాయం, సమ పాలన, సమానత్వం దొరుకుతుందని, అందుకే ఈ రోజు జాతీయ న్యాయ దినోత్సవం కూడా జరుపు కుంటారని గోపీ శంకర్ అన్నారు. ఆంగ్లేయుల పరిపాలన అనంతరం మనకంటూ ఒక ప్రత్యేక విధి విధానాలు ఉండాలని మన దేశాన్ని మనమే పరిపాలించుకునే.. సామర్థ్యం మనకుందని దీనికి ఒక నిర్దిష్టమైన రాజ్యాంగం అవసరమని మహనీయుడు దాదా సాహెబ్ అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగం రూపుదిద్దుకుంది... ఈ విధంగా రూపుదిద్దుకున్న రాజ్యాంగ పరిషత్ లో అనేక మంది మేధావులను సభ్యులుగా చేర్చి నవంబర్ 26 1949లో ఆమోదం జరిగింది. కనుక ఈరోజు భారత దేశమంతటా రాజ్యాంగ దినోత్సవం జరుపు కుంటున్నాము.ఇంతటి శ్రమ ఫలితంగా ఏర్పడిన మన రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్క భారతీయుడు గౌరవించాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గోపి శంకర్ సూచించారు. ఈ రాజ్యాంగం వలనే ఈ రోజు సామాన్యుడు.. కూడా రాజ్యం పాలించే స్థాయికి చేరుకోవడం జరిగింది.రాచరికం అంతరించింది.ఓటు ద్వారా నాయకుడ్ని ఎన్నుకునే అధికారం వచ్చింది.అందుకే ఈరోజు కింది స్థాయి,పై స్థాయి అనే తేడా లేకుండా అన్ని వర్గాలు వారు...సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. ఇంకా దీనికోసం ప్రజల్లో విస్తృత మైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రజల్లో చైతన్యం రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

* ఈ రోడ్డు పనులను ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పూర్తిచేస్తున్నాం..
* నాణ్యమైన రోడ్ల నిర్మాణంతో ఇబ్బందులు రాకుండా చూస్తాం..

హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి) : హయత్‌నగర్ డివిజన్‌లోని సూర్యా నగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి పనుల నాణ్యత, పనివేగం, ఉపయోగిస్తున్న మెటీరియల్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సూర్యా నగర్ కాలనీలో రోడ్డు సమస్యలను పరిష్కరించడం ప్రాధాన్యతగా తీసుకుని ఈ పనులను వేగంగా పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నాణ్యతతో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్న విషయాన్ని అధికారులు



చూసుకోవాలని సూచించారు, అదేవిధంగా కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమం లో డీఈ దామోదర్, ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం..

* హామీ ఇచ్చిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..
* సీనియర్ సిటీజన్ ఫోరం సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్..

ఎల్బీనగర్, నవంబర్ 26 (భారత శక్తి) : హయత్‌నగర్ డివిజన్ లోని శారదా నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభ్యులు తమ ప్రధాన సమస్యలను వినతిపత్రం ద్వారా అందజేయగా, ఆయన





అవన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే కాలనీ సంక్షేమ సంఘం భవనంలో సీనియర్ సిటిజన్స్ కోసం ఒక ప్రత్యేక స్థలం కేటాయించేందుకు అవసరమైన చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటీ సభ్యులు పొట్టి యాది రెడ్డి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం చైర్మన్ గ్యానేశ్వర్, సభ్యులు ప్రసాద్, హరి ప్రసాద్, జగన్నాధ రావు, సూర్య నారాయణ రావు ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

### ఈ నెల 30 వ తేదీ లోగా

## ప్రీ–టెస్ట్ జనగణన – 2027 పూర్తి చేయాలి..

* ఆదేశాలు జారీ చేసిన జనగణన సంచాలకురాలు భారతి హోలికేరి..




హైదరాబాద్, నవంబర్ 26 (భారత శక్తి) : ఈ నెల 30 వ తేదీ లోగా ప్రీ-టెస్ట్ జనగణన 2027 పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకురాలు భారతి హోలికేరి అధికారులకు సూచించారు. బుధవారం రామచంద్రపురంలోని వార్డు నెం.112 ప్రాంతాన్ని సందర్శించి ప్రీ-టెస్ట్ జనగణన -2027 జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె హౌస్‌లిస్టింగ్, ఫీల్డ్ వెరిఫికేషన్ పురోగతిని తెలుసుకుని ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల తో మాట్లాడారు. డేటా సేకరణలో అనుసరిస్తున్న విధానాలు, క్షేత్ర స్థాయిలో జనగణన జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ నెల 30వ తేదీలోగా అన్ని పనులను మార్గదర్శకాల మేరకు ఖచ్చితత్వంతో, తప్పులేకుండా పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. జనగణన 2027కు ముందు చేపట్టే ఈ ప్రీ-టెస్ట్ ప్రక్రియ భవిష్యత్ వ్యూహాల, ప్రణాళికల రూపకల్పనకు అత్యంత కీలకమని, సమగ్రతతో కూడిన నాణ్యమైన డేటా సేకరణకు ఇది పునాదిగా నిలుస్తుందని ఆమె తెలిపారు. క్షేత్ర పరిశీలనలో సమాచాలకుల వెంట జీహెచ్ఎంసీ రామచంద్రపురం డిప్యూటీ కమిషనర్ , ఛార్జ్ ఆఫీసర్ సురేష్, జనగణన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి. శ్రీకాంత్ ఉన్నారు.

## మార్పు దిశగా ముందడుగు..

* హిస్టరీ షీటర్ల సంస్కరణ దిశగా రాచకొండ పోలీసుల ప్రయత్నం..

హైదరాబాద్, నవంబర్ 25 (భారత శక్తి) : సాధారణంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా ఉంచుతారు. అయితే ఇందుకు భిన్నంగా వారిని కేవలం ఇంటికే పరిమితం చేయకుండా నూతన సంస్కరణల దిశగా రాచకొండ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సాంప్రదాయ పర్యవేక్షణకు భిన్నంగా, ఈసారి హిస్టరీ షీటర్లను సామాజిక సేవలోకి, ప్రజా జీవితంలోకి తీసుకువచ్చారు. పరివర్తనలో మార్పు కలిగిన హిస్టరీ షీటర్ లను ఎంపిక చేసి.. వారిని ఉప్పల్, ఎల్బీనగర్, ఈసీఐఎల్ వంటి ప్రధాన జంక్షన్లలలో ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వాములను చేశారు. సమాజ గమనంలో నడవడికలో అనుకోని పరిస్థితుల వల్ల దారి తప్పిన హిస్టరీ షీటర్లు, వలంటీర్లు, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల రాకపోకలు నియంత్రిస్తూ, ప్రయాణికులను దారి





చూపిస్తున్నారు. అందులో భాగంగా కుషాయిగూడ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన ట్రాఫిక్ నియంత్రణ, అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛందంగా సత్ప్రవర్తన కలిగిన 20 రౌడీషీటర్లు, అలాగే ఉప్పల్ పోలీస్టేషన్ నుండి 20మంది రౌడీషీటర్లు, ఎల్బీనగర్ పోలిస్టేషన్ నుండి 20 రౌడీషీటర్లు పోలీసులకు సహకరించారు. గతంలో చేసిన తప్పులు గుర్తున్నాయి... ఇప్పుడు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం రావడం గర్వంగా ఉంది.. అని ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చెబుతున్నారు. సమాజం తమను తిరస్కరించిన స్థితి నుండి, వారికి సేవ చేసే స్థాయికి రావడం కొత్త జీవితానికి నాంది పలికిందన్నారు. పోలీస్ సర్వైలెన్సు లో ఉన్న మరికొందరిని కూడా ఇలాంటి సంస్కరణాత్మక కార్యక్రమాల్లో భాగం చేయాలని రాచకొండ పోలీసులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సమాజం మంచి మార్పు దిశగా అడుగులు వేయడమే తమ లక్ష్యమని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.